వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 07, మే 2024 16 పేజీలు




# పకడ్బందీగా ఈవీఎంల కమిషనింగ్‌ను పూర్తి చేయాలి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*జనగామ టౌన్, ప్రభాతవార్త :*

ఈవీఎంల కమిషనింగ్‌ను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఈనెల 13న జరగనున్న నేపథ్యంలో జిల్లాకేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జరుగుతున్న ఈవీఎం, వీవీప్యాట్‌ల కమిషనింగ్ ప్రక్రియను సోమవారం ఉపఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తోకలిసి

16 పేజీలో






2 లో..

# ఐటీడీఏలో అక్రమార్కుడు...!

- ఈ సారుకు అస్సలు ట్రాన్స్‌ఫర్ కాదు
- దశాబ్దం దాటిన కదిలించే నాథుడే లేడు
- సెక్టోరియల్ అధికారుల సెల్‌ఫోన్లు పూజారులకు ఇచ్చాడట
- ఈ అక్రమాల స్వామీజీ ఆడిందే ఆట పాడింది పాట

*ఐటీడీఏ ఏటూరునాగారం, ప్రభాతవార్త:*

ఐటీడీఏ దశాబ్దకాలం దాటిన బదిలీ లేకుండా బొద్రాయి మాదిరిగా పాతుకుపోయిన అధికారి బినామీలతో గిరిజనులకు రావాల్సిన సొమ్మును కూడా స్వాహా చేస్తున్నాడు. అక్రమాలు చాలా మంది చేస్తుంటారు కానీ ఈ అక్రమార్కుడు చేసే అక్రమాలను వేలెత్తి చూపిన పట్టించుకునే నాథుడు లేడు... 100 ఆరోపణలు వచ్చిన వాటిపై విచారణ ఉండదు. గిరిజనులు ఉన్నతాధికారులకు ప్రజా ప్రతినిధులకు లిఖిత పూర్వక ఫిర్యాదులు చేసిన స్పందన కనిపించదు. అంటే ఈ అక్రమార్కుడి అక్రమం కూడా సక్రమం అన్నట్లే నడిచిపోతుంది. ఐటీడీఏ పరిధిలోని అనేక వర్కులు బినామీ కాంట్రాక్టర్లకు అప్పజెప్పి వారి నుంచి కూడా సొమ్ములు లాగేస్తున్నాడు. చివరకు సమ్మక్క సారక్క జాతరలో జేబు నింపుకోవడం ఆగలేదు... సెక్టోరియల్ అధికారులకు ఇవ్వాల్సిన సెల్‌ఫోన్‌లో ఓ రెండు ఫోన్లు ఇద్దరు పూజా

2లో

ధాన్యం కొనుగోళ్లలో మరో దందా

క్వింటాల్‌కు రూ.20 కటింగ్



# ఏ గ్రేడ్ లేదు... అంతా కామన్



- మిల్లు పేరుతో కొనుగోలు సెంటర్‌ల చేతివాటం
- మద్దతు ధరకు కత్తెర
- రైతులను దోచుకుంటున్న సెంటర్ ఇంచార్జ్‌లు
- చోద్యం చూస్తున్న అధికారులు
- ధాన్యం కొనుగోలు సెంటర్‌లపై అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?
- నష్టపోతున్న రైతులు
- పట్టింపులేని అధికారులు

*మంగపేట ప్రభాతవార్త*

రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రతీ సంవత్సరం రైతులను ఏదో విదంగా ఎవరో ఒకరు మోసం చేస్తూనే ఉన్నారు. రైతులకు మద్దతు ధర ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధరను ప్రకటించింది. అన్ని గ్రామాల్లో ప్రభుత్వం ధాన్య ం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రేడ్ ఏ ధాన్యానికి రూపాయలు 2203, గ్రేడ్ సీ ధాన్యానికి 2183 ఇవ్వాలి, అయితే ధాన్యం కొనుగోలు సెంటర్‌ల నిర్వాహకులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై అంతా కామన్(గేడ్ సీ) క్రింద ధాన్యాన్ని రైతుల నుండి

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుని వ్యూహాలు రూపొందించుకోవడానికి సొంతంగా సర్వేలు చేయించుకుంటున్నారు. సర్వేలలో వచ్చిన రిపోర్టుల ఆధారంగా అభ్యర్థులు తమ ప్రచారం శైలిని మార్చుకోవడంతో పాటు వివిధ కులాల,సామాజిక వర్గాలకు చెందిన ప్రముఖులను ఆహ్వానించి ప్రచారాలు చేస్తున్నారు. మండలాల వారిగా పరిస్థితులను ఏ రోజుకు ఆ రోజు తెలుసుకుని అంచన వేసుకుంటున్నారు. స్థానికంగా ఉండే నాయకులు,

# అంతా 'సర్వే'మయం



2 లో..

- ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్న అభ్యర్థులు
- పరిస్థితులకు అనుగుణంగా ప్రచారంలో మార్పులు
- సోషల్ మీడియాను నమ్ముకున్న పార్టీలు
- పట్టుకోసం ఎవరి రాజకీయ వ్యూహ రచనలు వారివే

కార్యకర్తలకు, ప్రజలకు ఏ మాత్రం అనుమానం రాకుండా వివరాలు సేకరించి ముందుకు సాగుతున్నారు. అదే సమయంలో ఓటరు నాడిని పట్టుకునేందుకు సోషల్ మీడియా వేదికగా, వ్యక్తిగతంగా ప్రజల అభిప్రాయాలను తీసుకుంటున్నారు.

**సోషల్ మీడియా నమ్ముకొని..**

స్థానిక సంస్థలు ఎమ్మెల్యేలు అయితే కచ్చితంగా ప్రతి ఓటు విలువైంది. కానీ, పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి లక్షల్లో ఉండే ఓటర్లను ప్రతి కాలనీ, ప్రతి గ్రామానికి వెళ్లి అడగలేని పరిస్థితి నాయకులది. ఈ క్రమంలో వారు సోషల్ మీడియా నమ్ముకుని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. సామాజిక మాద్యమాల ద్వారనే ఓట్లు అడుగుతున్నారు.

# అగ్గితో ఆట... మూగజీవాలపై వేట...!

2 పేజీలో

- వేటగాళ్లకు సహకరిస్తున్న ఆ కేటుగాళ్లు ఎవరు
- వన్య ప్రాణులకు రక్షణ కరువు

*ప్రభాతవార్త ములుగు:*

అడవికి అగ్గి రాజేసి...మూగ జీవాలను వేటాడేందుకు కొందరు కేటుగాళ్ల పథకం పన్నుతున్నారు. అధికారుల కనుసన్నల్లో అడవిలో ఆట మొదలు పెట్టారు. ఓ వైపు అడవికి నిప్పు పెట్టి మరో వైపు మూగజీవాలను









# అగ్గితో ఆట, మూగజీవాలపై వేట...!

మొదటి పేజీ తరువాయి :

వేటాడుతున్నారు. ప్రకృతి అందాలకు నిలయంగా ఉన్న ములుగు జిల్లా అంతర్ రాష్ట్ర సరిహద్దులతో కూడిన విస్తృత అటవీ ప్రాంతం కలిగి ఉంది. దట్టమైన గుట్టలు, నీటి వసతి, పుష్కలంగా ఉన్న వాగులు, కుంటలు వన్యప్రాణులకు ఆవాసాలుగా మారాయి.



గోదావరి పరివాహక ప్రాంతానికి దగ్గరగా ఉండటంతో సుదూర అటవీ ప్రాంతాల నుండి కూడా ఇక్కడికి జంతువులు వలస వస్తు న్నాయి. ప్రస్తుతం ఎండలు విపరీతంగా ఉండి అడవి అంతా ఎండిన ఆకులతో ఉంది. వేటగాళ్లు ఈ సమయంలో జంతువుల ఆవాస ప్రాంతాల్లో అగ్గి రాజేసి వన్యప్రాణుల్లో అలజడి సృష్టి స్తున్నారు. వన్యప్రాణులు ప్రాణ భయంతో ఏదో ఒక వైపు పరిగెడుతున్నాయి. ఇదే అదునుగా వేటగాళ్ల ఉచ్చులు, విద్యుత్ తీగల అమర్చి పలు మూగ జీవాలను బలిగొంటున్నారు. అభయారణ్యంలో ఒకప్పుడు కుందేళ్ల జింకలు, చిరుతలు, దుప్పులు, ఎలుగుబంట్లు, అటవి దున్నలు అత్యధిక సంఖ్యలో ఉండేవి. ములుగు జిల్లాలో రోజురోజుకి అటవీ విస్తీర్ణం తగ్గతుండడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి చొరబడి ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. ఉన్నతాధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా జంతువులను వేటాడడం మాత్రం ఆగడం లేదనే ఆరోపణలు జంతు ప్రేమికుల నుండి వినిపి స్తున్నాయి. కొందరు అటవీశాఖ అధికారులు వేటగాళ్లకు సహక రిస్తున్నారని తెలుస్తోంది. అదే విధంగా వలస గుత్తి కోయిలు కొందరు బాణాలతో సైతం మూగజీవాలను వేటాడు తున్నారని సమాచారం. కొద్ది నెలల క్రితం బాణం గుచ్చుకున్న తిరుగుతున్న ఓ దుప్పి అటవీ అధికారులకు దొరకడంతోఈ విషయం వెలుగు లోకి వచ్చింది. వేసవిలో ప్రతి ఆటవదుల సంఖ్యలో కుందేళ్లతో పాటు జింకలు, దుప్పులను వేటగాళ్లు హతమారుస్తున్నారు. వేటగాళ్ల హత మార్చిన జంతువుల మాంసం విక్రయాలకు మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి, మేడారం పరిసర ప్రాంతాల్లో ఒక మురా అడవి జంతువుల మాంసం కిలో రూ.800 వరకు విక్రయి స్తున్నట్లుగా తెలుస్తోంది. కొన్నిశాఖలకు చెందిన ఉన్నతాధికారుల సైతం అడవి జంతువుల మాంసం కావాలని వాకబు చేయడం జరుగు తుంది, కొందరు అటవీశాఖ సిబ్బందికి కూడా వేటలో వాటా ఉంటుందని వేటగాళ్లు చెబు తుండడం విస్మయానికి గురి చేస్తుంది. అటవీ



జంతువులకు రక్షణ కల్పించాల్సి న వారే జంతు భక్షకులుగా మారుతుంటే ఇక అడవి జంతువులకు రక్షణ ఏదని జంతు ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు. వన్యప్రాణుల పరిరక్షణకు అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ప్రజల్లో బహిరంగంగానే వినిపి స్తున్నాయి. అడవుల సంరక్షణకు, వన్యప్రాణుల సంరక్షణకు ప్రభుత్వం అనేక సిబ్బందిని నియమించింది. అటవీశాఖ అధికారులు నిత్యం అడవుల్లో తిరుగుతున్నామని అంటున్నా అటవీ జంతువుల వేటను ఎందుకు ఆపలేకపోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అడవుల్లో జంతువులకు తాగునీటి కోసం కాల్వలు, కుంటలు నిర్మించినా ఫలితం లేకుండా ఉంది, కుంటలు ఏర్పాటు చేసి గతంలో నీళ్ల పోసేవారు. ప్రస్తుతం అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. జంతువుల సంరక్షణపై అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అంతా 'సర్వే'మయం

మొదటి పేజీ తరువాయి :

సెల్ ఫోన్ లేని ఊరు లేదు.. స్మార్ట్ ఫోన్ లేని వ్యక్తులు లేని సమాజం లేదు. అందుకు సోషల్ మీడియా ప్లాట్ ఫాంలు వేదికగావాడుకోని ప్రజలకు చేరువు అవుతున్నారు. ఇంటర్నెట్ విప్లవం కారణంగా గ్రామానికి వెళ్లి ప్రచారం చేయాల్సిన బరువు బాధ్యతలు రాజకీయ పార్టీలకు తప్పాయి. ప్రతి పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని ఏర్పాటు చేసుకొని తాము వెళ్లలేని ఓట్ల వద్దకు ఇంటర్నెట్‌తో ఉన్న సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూపులలో వ్యక్తిగతంగా పంపుతూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి.

**రహస్యంగా సర్వేలు..**

ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రచారాలను రహస్యంగా చేయిస్తున్నారు. కొన్ని ప్రత్యేక బృందాలను పిలిపించుకొని మండలాల వారిగా పరిస్థితులను ఏ రోజుకు ఆ రోజు తెలుసుకొని అంచన వేసుకుంటున్నారు. స్థానికంగా ఉండే నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు ఏ మాత్రం అనుమానం రాకుండా వివరాలు సేకరిస్తున్నారు. ఆ వివరాలతో తాము సర్వే చేస్తున్న అభ్యర్థికి సంబంధించి ఈ సామాజిక వర్గాల అనుకూలంగా ఉన్నాయి. ఏ సామాజిక వర్గాలు వ్యతిరేకంగా ఉన్నాయి. ఆయా సామాజిక వర్గాలలో కీ రోల్ పోషించే ప్రముఖులు ఎవరూ..? వారు ఏ మేరకు ఓటర్లను ప్రభావితం చేయగలరు..? అనే అంశాలతో పాటు..సొంత పార్టీలో ఎవరు బాగా పనిచేస్తున్నారు..? ఎవరు చేయడం లేద..? అన్న వివరాలు సేకరిస్తున్నారు.

**అనుకూలంగా మలుచుకునేందుకు..**

గెలుపోటముల విషయంలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు చాలెంజ్‌గా తీసుకుంటున్నారు. పార్టీ వారీగా రహస్యంగా సర్వేలు నిర్వహిస్తున్నప్పటికీ అభ్యర్థులు ఖర్చుకు వెనకాడకుండా సొంతంగా సర్వేలు చేసుకుంటున్నారు. ప్రత్యర్థులకు..తమకు మధ్య ఉన్న ఓట్ల వ్యత్యాసం..తదితర అంశాలను గుర్తించి.. పరిస్థితులను తమకు అను కూలంగా మల చుకుంటున్నారు. పెద్ద మొత్తంలో జనం దృష్టిని తమ వైపు తిప్పుకునేందుకు ముఖ్యనేతలను ఆహ్వానించి బహిరంగ సభలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నారు. కానీ, ఇప్పుడు చేస్తున్న సర్వేలు అన్ని ఓటింగ్ నాటికి ప్రభావితం చూపకపోవచ్చు అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# ఐటిడిఏలో అక్రమార్కుడు...!

మొదటి పేజీ తరువాయి :

ఇద్దరు పూజారులకు గిఫ్ట్‌గా ఇచ్చి వారి సేవలు పొందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిసారి జాతరలో సెక్టోరియల్ అధికారుల కోసం చేస్తున్న ఖర్చు భారీగా ఉంటుంది. ఈ అధికారుల నియామకం లోను బినామీల పాత్ర ఉంటుందని ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంలో లేని సెక్టర్ అధికారుల సంఖ్యను చూపి వారికి కేటాయించిన నిధుల్లో ఈ స్వామీజీ స్వాహా చేస్తున్నాడని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఈ స్వామి అవినీతి లీలలపై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రత్యేక దృష్టి సారించాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి. ఐటీడీఏ లో ప్రాజెక్టు అధికారి తర్వాత అంతటి మహిమ కలిగిన స్వామి నిత్యం స్వాహా పర్వంలోనే ఉంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అమాయక గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులు ఎన్ని రకాలుగా దుర్వినియోగం చేయొచ్చు. ఈ స్వామికి తెలిసినంతగా మరెవ్వరికి తెలియదని ఐటీడీఏలో ఆయన మహిమలు తెలిసిన కొందరు ధికారులే చెబుతున్నారు. నిత్యానంద




స్వామి ఏకంగా ఒక దీవిని కొనుగోలు చేసి దాన్ని తన సొంత రాజ్యాంగ ప్రకటించుకున్నాడు. ఇక్కడ ఈ ఐటీడీఏలో ఈ స్వామీజీ కూడా పేరుకే అధికారి కానీ ఐటీడీఏ అనే ఈ దీవికి తానే రాజుగా చలామణి అవుతున్నాడని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ అక్రమాల స్వామిని ఇక్కడ నుండి బదిలీ చేయించే శక్తి సామర్థ్యాలు ఎవ్వరికీ లేవనే చర్చ కూడా బహిరంగంగానే జరుగుతోంది. ఇప్పటికైనా ఈ స్వామీజీపై దృష్టి సారించాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి.

# ఎస్సెస్సీలో మండల టాపర్‌కు ఘన సత్కారం

**చౌటుప్పల్, మే 6 ప్రభాతవార్త**

ఇటీవల విడుదల చేసిన పదో తరగతి వార్షిక ఫలితాల్లో తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అయినాల భాను 9.7 జీపిఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అదే పాఠశాలకు చెందిన సిలివేరు అనుష 9.5 జీపిఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనపర్చారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మండల టాపర్స్‌గా నిల్చిన భాను, అనుషలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.భార్గవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఊదరి పద్మలు ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసి చైర్మన్ బొడ్డు ముత్యం, ఉపాధ్యాయులు బి.శ్రీరాములు, ఎల్.నర్సింగ్‌రావు, సిహెచ్.వెంకటయ్య, డి.వెంకటేశ్వర్లు, మోటె నత్తయ్య, కె.నర్సింహా, పి.రమాదేవి, పి.మంగమ్మ, డి.యాదయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏగ్రేడ్ లేదు అంతా కామన్



మొదటి పేజీ తరువాయి :

రైతుల నుండి కొనుగోలు చేస్తున్నారు. దీనితో రైతులు 1క్వింటాకి రూపాయలు 20నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. కాంటాలు వేసే సమయంలో 41కేజీలకు బదులు 42కేజీలు కాంటా పెట్టిన సందర్భాలు అనేక సార్లు జరిగాయి అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.ప్రతీ సంవత్సరం గింజ పెట్టిన దగ్గర నుండి రైతులు నష్టపోతూనే ఉన్నారు. రైతులను ఎవరు ఏవిదంగా మోసం చేస్తారో తెలియని పరిస్థితి, గతంలో రైతులు పండించిన పంటను వ్యవసాయ మార్కెట్‌లోకి తీసుకు వెళ్లి నాన్యత పేరుతో తక్కువ ధరకు కొనుగోలు చేసేవారు. తర్వాత నేరుగా కళ్ళాల్లోకి వచ్చి ధాన్యాన్ని తక్కువ ధరకు వ్యాపారులు కొనుగోలు చేసేవారు. ధళారులకు ధాన్యాన్ని అమ్మవద్దని రైతులు నష్టపోకుండా ఉండటానికి ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించింది రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండటానికి వారి గ్రామాల్లోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. వాటికి ఇంచార్జులను నియమిస్తున్నారు వారు ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. రైస్ మిల్లుల యజమానులతో సెంటర్ ఇంచార్జులు కుమ్మక్కై ఒక్కో లారీకి సుమారు రూపాయలు 5వేల నుండి 10వేల వరకు అక్రమంగా సంపా దిస్తున్నారు. తూకంలో మోసం, ధరలో మోసం, తాలు పేరుతో గతంలో 1క్వింటా లకి 5నుండి 15కేజీల వరకు తరుగు తీశారు. ఈవిధంగా రైతులను మోసం చేసుకుంటూ మద్దతు ధరను అందకుండా చేస్తున్నారు. నిత్యం ధాన్యం కొనుగోలు



సెంటర్లపై పర్యవేక్షణ ఉండాల్సిన అధికారులు సెంటర్ నిర్వాహకులతో అండర్ స్టాండింగ్, ఫైరవీలతో సైలెంట్‌గా ఉంటున్నారు. అధికారుల తీరుతో రైతులకు మద్దతు ధర అందని ద్రాక్షలా తయారైంది. ప్రభుత్వం ధాన్యానికి గ్రేడ్‌లుగా విభజించినా ఇక్కడ మాత్రం అంతా ఒక్కటే గ్రేడ్, రైతులు ధరను ఎందుకు తగ్గిస్తున్నారని సెంటర్ ఇంచార్జులను నిలదీస్తే ఆరైతుకు చుక్కలు చూపిస్తున్నారు. ఎంతో కష్టపడి పది రూపాయలైనా పంటలో లాభం వస్తుందని ఆశిస్తే దాన్ని ఇతరులు ఎత్తుకెళ్ళుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ధరలో మోసం గురించి జిల్లా కలెక్టర్‌కు రైతులను పిర్యాదు చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్ల భాధ్యత ఎవరిది అన్నది ప్రశ్నార్ధకం. రెవెన్యూదా, లేక వ్యవసాయ శాఖదా, ఇంకే శాఖ అధికారులదా అన్నది ప్రశ్నార్ధకంగా మారింది. రైతులకు జరుగుతున్న మోసాన్ని ఎవరికి పిర్యాదు చేయాలి అనే దానిపై అదికారులు నోరు మెదపడం లేదు. రైతులు అమాయకతాన్ని ఆసరాగా చేసుకుని మోసం చేయాలి చూస్తే ఊరు కునేది లేదని రైతులు హెచ్చరిస్తున్నారు. ములుగు జిల్లా కలెక్టర్‌కు నేడు పిర్యాదు చేయ నున్నట్లు రైతులు తెలిపారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు ధాన్యం కొనుగోలు సెంటర్లపై ప్రత్యేక శ్రద్ద చూపాలని రైతులు కోరుతున్నారు.

# కనబడకుండా పోయిన చికెన్ వ్యాపారి

-ఆందోళన చెందుతున్న అప్పులిచ్చిన బాధితులు

-సుమారు కోటి 50 లక్షలతో ఉడాయించినట్లు చర్చ

-పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వ్యాపారి భార్య

రేగొండ, మే 6, ప్రభాతవార్త

కార్పొరేట్ స్థాయిలో చికెన్, కోళ్ల బిజినెస్ చేసిన ఓ వ్యాపారి కనబడకుండా పోయిన సంఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెలితే మండల కేంద్రంలో గత కొన్నేళ్లుగా చికెన్, కోళ్ల బిజినెస్ చేస్తున్న ఓ వ్యాపారి గత నాలుగు రోజులుగా కనబడకుండా పోయాడు. అతని ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుండడంతో కనబడకుండా పోయిన వార్త దావనంల వ్యాప్తి చెందింది. దీంతో అతనికి అప్పులు ఇచ్చిన బాధితులు ఆందోళన చెందుతున్నారు. ములుగు జిల్లా పస్రా గ్రామానికి చెందిన వ్యాపారి గత 8 సంవత్సరాల క్రితం మండల కేంద్రానికి వచ్చి చికెన్ సెంటర్ వ్యాపారం మొదలు పెట్టాడు. కొన్ని వాహనాలు తీసుకొని వివిధ జిల్లాల నుంచి కోళ్ల ఫామ్ లల్ కోళ్ల సేకరించి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ, ఘనపురం, భూపాలపల్లి, చిట్యాల, టేకుమట్ల మండలాలలోని చికెన్ సెంటర్లలో హోల్సేల్గా కోళ్ల విక్రయించేవాడు. పలు కోళ్ళఫామ్ కంపెనీలలో కోళ్ల విక్రయించిన 70 లక్షల రూపాయల అప్పును మార్చి నెలలో పలువురు రైతుల దగ్గర మళ్లీ అప్పు చేసి కంపెనీలకు ముట్ట చెప్పినట్లు తెలిసింది. గతంలో కొంతమంది దగ్గర తీసుకున్న అప్పుతో పాటు,ఈ 70 లక్షల రూపాయలు ఇచ్చినవారు అడుగుతుండడంతో సమాధానం చెప్పలేక ఉడయించినట్లు తెలిసింది. వ్యాపారం కోసం సుమారు కోటి 50 లక్షల రూపాయలను పలువురు వడ్డీ వ్యాపారులతో పాటు, రైతుల దగ్గర, కోళ్లఫామ్ యజమానుల దగ్గర అప్పు తీసుకున్నట్లు తెలుస్తుంది. మండల కేంద్రంలో రెండు చికెన్ సెంటర్లతో పాటు హోల్సేల్ గా కోళ్ల వేసేందుకు టాటా ఏసీ వాహనాలు ఉన్నాయని, మండల కేంద్రంలో ఒక ఇల్లు తో పాటు, పస్రాలో నాలుగు నుండి ఐదు ఎకరాల భూమి ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. కాని ఇవేవీ సదరు వ్యాపారి పేరుపై లేవని చర్చించుకుంటున్నారు. అప్పులు ఇచ్చినవాళ్ల ఇబ్బందులు పెడితేనే పరారైనట్టు తెలుస్తుంది. వ్యాపారి భార్య రెండు రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్లో తన భర్త కనబడడం లేదని ఫిర్యాదు చేసినట్లు రేగొండ ఎస్సై ఎన్ రవికుమార్ తెలిపారు. ఫిర్యాదులో తన భర్తకు అప్పులు ఉన్నాయి, అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపంతో కనబడకుండా పోయినట్లు వ్యాపారి భార్య పేర్కొన్నట్లు తెలిసింది. స్థానిక ఎస్ఐ ఎన్ రవికుమార్ విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి

-నీళ్ల ట్యాంకర్ ఎక్కి మూత పెడుతుండగా తగిలిన విద్యుత్ తీగలు

మల్హర్‌రావు, మే 6, ప్రభాతవార్త

మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం ఉదయం విద్యుత్ షాక్ తగిలి ధోనిపెల్లి హరికృష్ణ(25) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే పాత రుద్రారం నుండి కొత్త రుద్రారం కు ఊర చెరువు కట్ట మీదుగా నూతన రోడ్డు నిర్మాణం జరుగుతుంది. ఇట్టి పనుల కోసం ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ యొక్క మూతపెట్టే ఉద్దేశంతో ట్యాంకర్ ఎక్కిన హరికృష్ణ పైన ఉన్న విద్యుత్ తీగలను గమనించకపోవడంతో అనుకోకుండా విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ షాక్ కు గురయ్యాడు. దీంతో హరికృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కరీంనగర్ సమీపంలోని మారేడుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా తెలుస్తుంది. సంఘటన స్థలానికి చేరుకున్న కొయ్యూరు ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పొట్ట చేత పట్టుకొని పని కోసం వచ్చిన హరికృష్ణ విగత జీవిగా ఇల్లు చేరడం తీవ్ర విషాదకరమైన సంఘటన.



## సొసైటీ ఇసుక క్వారీలలో రేజింగ్ కాంట్రాక్టర్ల ఇసుక దందా

### ఇసుక దందాను అరికట్టాలని ఆదివాసీ సంఘాలు తహసీల్దార్‌కు వినతి

వాజేడు, మే 06, ప్రభాతవార్త:

వాజేడు మండలంలోని గిరిజన సొసైటీ ఇసుక క్వారీలలో రేజింగ్ కాంట్రాక్టర్లు రాత్రినకగా, పగలనకా ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు జరిపి అక్రమంగా దందాకు పాల్పడుతున్నారని ఇట్టి దందాను అరికట్టాలని ఆదివాసీ ఐఖ్యవేధిక నాయకులు వాజేడు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ ఐఖ్యవేధిక సంఘాల నాయకులు మాట్లాడుతూ వాజేడు మండల పరిధిలోని అయ్యవారిపేట, భీమారం , రాంపురం, గిరిజన ఇసుక సొసైటీ క్వారీలలో నిబంధనలను తుంగలో తొక్కి గిరిజన సొసైటీ క్వారీలలో రేజింగ్ కాంట్రాక్టర్లు మిషనరీల సహాయంతో పగలు, రాత్రిళ్ల తేడా లేకుండా ఇసుక దందాను యథేచ్ఛగా చేస్తున్నారు. సంబంధిత మండల రెవెన్యూ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని ఆవేధన వ్యక్తం చేశారు. గోదావరి పరిధిలోని పెసా గ్రామ సభలకు వనరులపై అధికారం ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తు ఏజెన్సీలో బానిసత్వ రాజకీయ వ్యవస్థ వేళ్ళ బలంగా నాటుకుపోయాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఇసుక ర్యాంపుల్లో దళారులు గోదావరి నుండి అర్ధరాత్రి



సమయంలో జేసీబీల సహాయంతో అక్రమంగా ఇసుక తవ్వాలను చేసి దంపింగ్ యార్డ్‌కు తరలించడం చట్ట విరుద్ధమని అన్నారు. అలాంటి ర్యాంపులను రద్దు చేయాలని కోరారు. దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట వేసి ఇసుక ర్యాంపులలో మ్యాన్ పవర్‌ను ఉపయోగించి ఆదివాసులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఐక్య సంఘాల నాయకులు పూనెం రామచందర్, ఎట్టి రాజబాబు, పర్సిక సతీష్, బోదె బోయిన సురేష్, తుర్స కృష్ణబాబు, పూనెం పవణ్ కుమార్, మాడ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు


## తునికాకుపై అడియాశలేనా

-కూలీల ఆశలపై నీళ్ళు చల్లిన వర్షాభావ పరిస్థితులు

-లక్షలాది మంది అన్ని వర్గాల పేద కుటుంబాల్లో పోషణకు ఆధారం

-తునికాకు మొలవకపోవడం కాంట్రాక్టర్ల సైతం నష్టమే

మేడారం, ప్రభాతవార్త :



తునికాకు సేకరణపై ఎన్నో ఆశలు పెట్టుకున్న కూలీలకు అడియాశలుగానే మిగిలాయి. ఆశించిన మేరకు తునికాకు వర్షాలు, వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా లేకపోయాయి. ఈ సారి ఎండలు బాగా రావడం వర్షాలు కురవకపోవడం ప్రజలకు ఇబ్బంది పరంగా మారింది. మే 5న ఏజెన్సీ అంతటా యూనిట్లు వద్దిన కాంట్రాక్టర్లు తునికాకు సేకరణ ప్రారంభించారు. అడవిలో నేలమీద తునికాకు ఒక్కటి మొలవలేదు. అడవిలోని పెద్దచెట్లు, కొమ్మల మోడెం పనులను ఏప్రిల్‌లోనే చేయించారు. ఈ మధ్యలో ఏమైనా వాతావరణం అనుకూలించి వర్షాలు కురిస్తే తునికాకు పెరిగేది. కానీ వర్షాలు ఏ మాత్రం కురవలేదు. దీంతో అడవిలో కొన్ని ఏరియాలలో మాత్రమే నేలపైన మొక్కలు పెరిగాయి. బంజర ఎల్లాపురం, కొండపర్తి, లవ్వాల, చిన్నబోయినపల్లి, బయ్యక్కపేట, లింగాల, బంధాల ఏరియాలలో అడవులు నేలపై మొక్కలు కొద్దిపాటిగా మొలిచాయి. చెట్లపై ఆకుకూడ బాగా రాలేదని ఆ గ్రామాల ప్రజలు తెలిపారు. గుట్టలపై సైతం తునికాకు మొక్కలు మొలవలేదు. ఆశ్చర్యంగా ఉండంటున్నారు. లక్షలాది రూపాయలను ఆకు సేకరణకు పెట్టుబడిగా పెట్టారు. కాంట్రాక్టర్‌లకు ఈ సారి బాగా నష్టమే వాటిల్లే విధంగా ఉండంటున్నారు. మే 05న ప్రారంభం అయిన 20 రోజుల పాటు మాత్రమే ఆకు సేకరణ చేసేది. ఈ వ్యవధిలోనే ఇంటిల్లిపాది పైసా పెట్టుబడి లేకుండా తునికాకు సేకరణతో ఒక్కొక్కరూ రూ.10వేల నుంచి రూ.50వేల వరకు 20 రోజుల సీజన్‌లో సంపాదిస్తారు. తాడ్వాయి మండలంలోని కాటాపురం, మేడారం, నార్లాపురం, లింగాల, బీరెల్లి, క్లస్టర్‌లలో లక్షలాది రూపాయలు వచ్చేది. ఇంటిల్లిపాదికి ఈ డబ్బులతో ఇంటికి కావాల్సిన సామాగ్రితో పాటు పంటలు పెట్టుబడికి చేదోడు వాదోడుగా దోహద పడేది. ఈ సారి మాత్రం వర్షాలు కురవడపోవడంతో తునికాకు అడియాశలుగానే మిగిలాయని అంటున్నారు.

## కుండపోత వర్షం అన్నదాతకు నష్టం

కుండపోత వర్షం అన్నదాతకు నష్టం

-గాలిదుమారం, పిడుగులతో వడగండ్ల వర్షం

-చేతికి వచ్చిన పంట వర్షానికి పాడైపోయిందని రైతుల ఆవేదన

-విస్తృతంగా పర్యటించిన వ్యవసాయ శాఖ అధికారి

-ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అధికారుల హామీ

మేడారం, ప్రభాతవార్త :

గాలిదుమారంతో కుండపోత వర్షం కురిసింది. అదేవిధంగా దీనికి తోడుగా వడగండ్ల వర్షం భారీ ఎత్తున పడ్డాయి. మండలంలోని కాటాపురం, నార్లాపురం, లింగాల, మేడారం, బీరెల్లి రంగాపురం ఏరియాలలో కుండపోత వర్షంతో గాలిదుమారం బాగా వీచింది. దీంతో చేతికి అందిన వరి పంట నేలపాలు అయ్యింది. చేతికి రాకుండా పోయిందని రైతులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ విషయం తెలియడంతో తాడ్వాయి వ్యవసాయాధికారి జైసింగ్, సిబ్బందిని గ్రామాల్లోకి పంపించారు. ఏఈవో బావన గ్రామాలలో పర్యటించి నష్టపోయిన పంటలను సందర్శించి రైతులతో విషయాలు తెలుసుకున్నారు. పై అధికారుల దృష్టికి తెలుపుతామని అన్నారు. నేలపాలైన పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. మోరెబిక్షపతి, దెందర రంజిత్, అప్పాజీ తిరుపతి, కోటేష్, ఇట్టికారి కృష్ణ, బకాటి నగేష్, కొండాయి సంతోష్, పులిరాజు రైతులతో కలిసి దామరవాయి, మద్దెనుకుంటలో పాడైన పంటలను పరిశీలించారు. నేలపాలైన మామిడి తోటతో ఆ రెండు కుటుంబాలు పోషణ జరిగేదని రైతులు తెలిపారు. మామిడి తోట పెంపకంపైనే రెండు కుటుంబాల వృద్ధులు బతుకు దెరువు సాగించేదని అన్నారు. గాలి దుమారంతో తోటలోని మామిడి కాయలన్ని నేలపాలు అయ్యి పనికిరాకుండా పోయాయి. వృద్ధులు సంపాదించిన పంటలతో కుటుంబపోషణతో పాటు వారి పిల్లలకు బట్టల కొనుగోలు కోసం డబ్బులు పంపించేదని అన్నారు. మామిడితోట పాడైపోవడంతో ఆ ఇద్దరు వృద్ధులకు పోషణ కష్టంగా మారుతుందని అన్నారు.



# ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలి

**-చిట్యాల ఎంపీడీవో జయశ్రీ**

*చిట్యాల, మే 6, ప్రభాతవార్త*



ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదని ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించాలని ఎంపీడీవో జయశ్రీ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వరరావులు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఎన్నికల విధులపై చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, మూడు మండలాల పరిధిలోని ఉద్యోగులకు అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జయశ్రీ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వరరావు లు హాజరై మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం బూతుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రత్యేకించి, వృద్ధులు, దివ్యాంగులను అందుబాటులో ఉన్న వీల్ చైర్ లలో తరలించి వారిచే ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. వచ్చిన ఓటర్లను క్రమ పద్ధతిలో నిలబెట్టాలని తెలిపారు. ఎన్నికలను ప్రశాంత వాతా వరణంలో జరిగేందుకు సహకరించాలని కోరారు. సమావేశంలో అంగన్‌వాడి సూపర్వైజర్లు వెంకటస్వామి, జయప్రద, తిరుపతి, సరోజా, రజిత, మాధవి, ఐసిడిఎస్, ఆశా వర్కర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమ్మర్ కోచింగ్ క్యాంపును పరిశీలించిన జిల్లా యువజన క్రీడల అధికారి

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



వేసవి సమ్మర్ కోచింగ్ క్యాంపులను పరిశీలించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు ఒక ప్రకటనలో తెలిపారు. ఘనపూర్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాటశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ఆయన పరిశీలించారు. వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా జిల్లాలో సమ్మరు కోచింగ్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడల వల్ల మానసిక, శారీరకంగా దృడంగా తయారవుతారని యువకులు, విద్యార్థులు సమ్మర్ కోచింగ్ క్యాంపులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోచ్ రవీందర్ మరియు సీనియర్ ప్లేయర్ అశోక్, వెంకన్న సారంగపాణి, శ్రీనివాస్, కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి వంగడాలను పరిశీలించిన జేడి విజయ భాస్కర్

*చిట్యాల, మే 6, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన పోన్నం అశోక్ అనే రైతు తన పంట పొలంలో సాగుచేసిన కేఎన్ఎం-12368, డబ్ల్యూజిఎల్-1537, జేజిఎల్-28639, ఆర్‌డిఆర్-1200 వరి వంగడాలు విరివిగా కాశాయి. ఈ మేరకు వ్యవసాయ శాఖ జేడి విజయ భాస్కర్ సోమవారం పంట పొలాన్ని సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న అత్యధిక దిగుబడులన ఇచ్చే వరి విత్తనాలను ఎంచుకొని సాగు చేసుకోవాలని తెలిపారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో కొసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, చింత నిప్పుల మధు, కిసాన్ సాంగ్ మండల అధ్యక్షుడు కోడెల సమ్మయ్య, జిల్లా సేంద్రియ వ్యవసాయ ప్రముఖులు కనుగుల రామిరెడ్డి, బిల్లా సత్యనారాయణ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ కోఆర్డినేటర్‌గా ఆర్ఎన్ఆర్

**కటంగూరి రాం నరసింహా రెడ్డి**

*మొగుళ్ళపల్లి,మే6,ప్రభాతవార్త :*



మండలంలోని ఆకినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కటంగూరి రాం నరసింహ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ అదిష్టానం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిర్వహణ కో అర్డినేటర్ గా బాధ్యతలు అప్పగించింది. కాగా మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,ఏఐసిసి ఓబిసి చైర్మన్ కత్తి వెంకట స్వామి,టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆర్ఎన్ఆర్ మాట్లాడుతూ..పార్టీ అధిష్టానం తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.తన నియామకానికి కృషి చేసిన పార్టీ అధినాయకత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు అబినందనలు తెలిపారు.

## ఐవీఎఫ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య విద్యార్థినికి రూ.20వేల నగదుసాయం

*జనగామ టౌన్, మే 6 ప్రభాతవార్త :*



ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఉప్పల శ్రీను పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్‌కుమార్ గుప్తా ఆధ్వర్యంలో నిరుపేద ఆర్యవైశ్య విద్యార్థిని జనగామ పట్టణ వాస్తవ్యులైన కందుకూరి స్వరూప కుమార్తె శ్రావణి బీటెక్ సెకండియర్ చదువుతున్నదని, ఆమె విద్య అవసరార్థం రూ.20వేలు నగదును ఉచితంగా అందచేశారు. ఈకర్యాక్రమంలో జనగామ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సేవాసమితి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, జనగామ మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్తా, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి శర్శెరాల ఉపేందర్, జిల్లా ట్రెజరర్ రాపాక విజయ్, పట్టణ అధ్యక్షుడు రామిని శివుడు, యువజన అధ్యక్షుడు తాడూరి సంతోష్, రాజ్‌నాళ్ల మధు, ఐవీఎఫ్ జనగామ జిల్లా కోఆర్డినేటర్ గండె వేణు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, పండ్లు పంపిణీ

*రఘునాథపల్లి, మే 6 ప్రభాతవార్త :*

నవభారతి మండల సమాఖ్య రఘునాథపల్లి ఆధ్వర్యంలో నైబర్ హుడ్ సెంటర్‌లో వికలాంగుల పిల్లల సమక్షంలో సెర్ప్ డీఆర్‌డీఏ జనగామ ఏపీఎం (హెచ్ఆర్) ఎస్.క్రిష్ణవేణి కుమార్తె మౌన జన్మదినం జరుపుకున్నారు. ఈసందర్భంగా నైబర్‌హుడ్ సెంటర్‌లో ఉన్న వికలాంగులైన 30మంది పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం క్రిష్ణవేణి మాట్లాడుతూ తమ కుమార్తె జన్మదినంను కల్మషం లేని పిల్లల అందరితో కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎం.లక్ష్మీ సీసీలు ఎం.జంపయ్య, ఎం.రేనావతి, జి.భాగ్యలక్ష్మీ, ఎంఎస్ఏ టి.రాజమహేశ్వర్‌రెడ్డి, ఆక్టివిస్ట్ డి.రేణుక, సీఆర్పీ జి.లలిత తదితరులు పాల్గొన్నారు.




## రైతు నేస్తం కార్యక్రమానికి హాజరు కావాలి

*రేగొండ, మే 6, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమానికి రైతులందరూ హాజరై సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతులు రైతులకు పంటలపై అవగాహన కల్పిస్తారని, శిక్షణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు నేరుగా రైతులతో మాట్లాడి వేసవి దుక్కులపై అవగాహన కల్పిస్తారని అన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన కల్పించిన ఎస్సై భవాని సేన్

*కాళేశ్వరం, మే 6, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల బీరసాగర్ లో త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ అన్నారు. సోమవారం మహాదేవపూర్ మండలం లోని బిరాసాగర్లో ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. అనంతరం గ్రామాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గుడుంబ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కోసం విద్యుత్ వైర్లు అమరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ గా తోటపెల్లి ప్రశాంత్ రెడ్డి

*కాటారం, మే 6, ప్రభాతవార్త*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గారెపల్లికె) అధ్యక్షులుగా తోటపల్లి ప్రశాంత్ రెడ్డి ఎన్నికైనారు. సోమవారం సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన సమావేశంలో గంగారం డైరెక్టర్‌గా ఉన్న ప్రశాంత్ రెడ్డిని డైరెక్టర్లు ఎన్నుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహకార అధికారిణి శైలజ సమక్షంలో ప్రశాంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో అధ్యక్షులు ఉన్న చల్ల నారాయణరెడ్డి పై పెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో డైరెక్టర్లు నూతన అధ్యక్షులుగా ప్రశాంత్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దబ్బెట స్వామి, డెరెక్టర్లు వేమునూరు ప్రభాకర్‌రెడ్డి, చీమల సత్యం, అజయ్, బాసాని హిమాకర్, మారుపాక రాజేశ్వరి, సీఈఓ ఎడ్ల సతీష్ సొసైటి సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ప్రశాంతంగా కేయూ డిగ్రీ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, మే 6 ప్రభాతవార్త :



కేయూ పరిధిలోని డిగ్రీ రెండవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి తెలిపారు. అనంతరం వారు వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి పరీక్ష తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం పరీక్షలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమలదేవి తెలిపారు.

## యూనివర్శిటీకి సెలవులు ఇవ్వద్దని వినతి

ఎడ్యుకేషన్ కేయూ, మే 6 ప్రభాతవార్త :



ఎస్ఎఫ్ఐ, బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డికి యూనివర్శిటీకి సెలవులు ఇవ్వవద్దని వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, బీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జి పరిశోధక విద్యార్థి కల్లెపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ కేయూకు సెలవులు ప్రకటిస్తే గ్రూప్స్, టెట్, టీఎస్ఈ అలాగే పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. యూనివర్శిటీ విద్యార్థులు అంతాకూడా లైబ్రరీలో ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్నారని తెలిపారు. పీజీ విద్యార్థులకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో సిలబస్ పూర్తిచేయలేదని, గత సంవత్సరం న్యాక్, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సెమినార్ సమయంలో యూనివర్శిటీకి సెలవులు కేటాయించడం జరిగిందని, ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఇలాంటి సందర్భాల్లో యూనివర్శిటీకి సెలవులు ప్రకటిస్తే ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, వారి మేలుకోరి హాస్టల్స్‌ను తెరిచే ఉంచాలని డిమాండ్‌చేస్తూ వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేయూ ఉపాధ్యక్షులు బీరెడ్డి జశ్వంత్, బీఎస్ఎఫ్ అధ్యక్షులు శివ, రాజారెడ్డి పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతున్న ఇంటర్ విద్యార్థిని,

### తట్టుకోలేక తండ్రి ఆత్మహత్య

నడికూడ,ప్రభాతవార్త:



మండలంలోని రామక్రిష్టాపూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కూతురు పురుగుల మందు తాగిందని తట్టుకోలేక తండ్రి కూడా పురుగుల మందు తాగి మృతి చెందాడు. గ్రామానికి చెందిన గాజ శ్రీవిద్య అనే ఇంటర్ విద్యార్థిని మనస్తాపంతో పురుగుల మందు తాగి పరకాలలోని ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుంది. తండ్రి గాజ కుమారస్వామి హాస్పటల్ నుండి తన వ్యవసాయ భావి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి అక్కడిక్కడే మృతి చెందాడు. ప్రస్తుతం శ్రీవిద్య పరిస్థితి కూడా విషమంగా ఉందని తెలుస్తుంది. పోలీసుల వివరాల ప్రకారం గత అకాడమిక్ ఇయర్‌లో శ్రీవిద్య ఇంటర్ ఫెయిల్ అయి ఇంటి వద్దనే ఉండి చదువుకుని మళ్ళీ సప్లమెంటరీ రాయగా మళ్లీ ఫెయిల్ అవడంతో మనస్తాపానికి గురై పురుగులు మందు తాగింది. పరకాల ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతూ ఉండగా కూతురు బతుకుతుందో లేదోనని తండ్రి గాజ కుమారస్వామి ఆందోళన చెంది వ్యవసాయ భావి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య గాజ రమాదేవి ఇచ్చిన పిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐనవోలు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి ఆశయాలను సాధించాలి

### జక్కుల రవీందర్‌యాదవ్

కాజీపేట, ప్రభాతవార్త :




స్వయంభూ మూలగణపతి దేవాలయాన్ని స్థాపించి కాజీపేటకు ప్రపంచ గుర్తింపును తెచ్చిన బ్రహ్మశ్రీ ఐనవోలు అనంతమల్లయ్యశర్మ సిద్ధాంతి ఆశయాలను సాధించాలని కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్ కోరారు. కాజీపేట చౌరస్తాలో శ్వేతార్కాలయం వ్యవస్థాపకులు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి స్మారకార్థం ఆ ఆలయ వైదిక నిర్వాహకులు బ్రహ్మశ్రీ ఐనవోలు రాధాకృష్ణశర్మ, ఐనవోలు సాయికృష్ణశర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఐనవోలు వెంకటేశ్వర్ల శర్మ రిబ్బన్ కట్ చేసి సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాట్లాడుతూ..ఆధ్మాతికాభివృద్ధితో పాటు సామాజికసేవ చేయడంలో అనంతమల్లయ్య శర్మ కృషి ఆదర్శనీయమన్నారు. అనేక మంది జీవితాల్లో వెలుగులను నింపిన అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి సూచించిన మార్గంలో పయనిద్దామని ప్రకటించారు. అంతకు ముందు ఆలయ వైదిక నిర్వాహకులు ఐనవోలు రాధాకృష్ణశర్మ, ఐనవోలు సాయికృష్ణశర్మలు మాట్లాడుతూ..నానాటికి ఎండలు ముదురుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా మంచి నీటిని అందించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం సమయంలో మంచి నీటితో పాటు మజ్జిగను కూడా అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గత వేసవిలో శ్వేతార్కాలయం తరుపున అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ సుదీర్, పీఆర్ఓ మణిదీప్, ఆరుణ్‌రెడ్డి, శ్రీనివాస్, వీరేందర్, పవన్, హరికృష్ణ, పలువురు వ్యాపారవేత్తలు, దేవాలయ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

పినపాక, మే 06, ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది ఆధ్వ్యంలో గ్రామంలో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిహెచ్‌సి వైద్యురాలు దుర్గాభవాని సూచించారు. మండల పరిధిలోని బోటిగూడెం, పెంటన్నగూడెం, చింతలబయ్యారం, గోవిందాపురం, గడ్డిగూడెం, బొమ్మరాచిపల్లి గ్రామాల్లో జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనమూనాలు సేకరించి జ్వర బాధితులకు ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం స్థానిక ప్రజలతో వైద్యులు దుర్గాభవాని మాట్లాడుతూ తమ ఆవాసాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వయస్సు పైబడిన వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు. ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులను సంప్రదించాలని తెలిపారు. నాటువైద్యానికి దూరంగా ఉంటూ ప్రభుత్వ వైద్యుల సలహాలు, సూచనలు తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం సభ్యుడు వందనపు చంద్రశేఖర్ మృతి

అశ్వాపురం,మే06,ప్రభాతవార్త.

మండల ఆర్యవైశ్య సంఘం సభ్యుడు మొండికుంటకు చెందిన వందనపు చంద్రశేఖర్(75) సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్దనే చికిత్స పొందుతున్నారు. మొండికుంట మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి మేడవరపు సుధీర్ ఎంపీటీసీ కమటం నరేష్ మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి మృతునికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. మండల ఆర్యవైశ్య సంఘం తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది.




## పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సన్మానించిన టీఎన్జీవోస్

ప్రభాతవార్త-సుబేదారి:



హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పదవీ విరమణ చేసిన వైద్యశాఖలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరిక్ స్వామి మియు ఆప్తాల్మిక్ ఆఫీసర్ ప్రకాశంలను హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన కలెక్టరేట్లోని టిఎన్జిఎస్ భవన్‌లో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ యొక్క అనుభవాన్ని టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులకు అందజేయాలని వారికి సర్వీస్ మేటర్లలో సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరుకుంటూ వారిని అనునిత్య టిఎన్జీవోస్ భవన్ స్కూల్లోని ఉద్యోగులకు అందుబాటులో ఉండాలపి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారిరువురు ఆయురారోగ్యలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ వారి జీవితం ఆనందంగా గడపాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికల రాజేష్, కేంద్ర సంఘ నాయకలు రామినేని శ్రీనివాసరావు, శ్యాంసుందర్, కత్తి రమేష్, రాము నాయక్, మోయిస్, లక్ష్మిప్రసాద్, జిల్లానాయకులు సలీం, రాజమౌళి, బింగి సురేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండలో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో కార్నర్ మీటింగ్

ప్రభాతవార్త-బాలసముద్రం:

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేటి సాయంత్రం 6 గంటలకు హన్మకొండలో వేయిస్తంభాల గుడి నుండి హన్మకొండ చౌరస్తా వరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రోడ్ షో కార్యక్రమం అనంతరం చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షా కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఒక ప్రకటణలో తెలిపారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో సాతూరి శంకర్ తండ్రి ఐలయ్య, చింతలపల్లి గ్రామంలో వలిపాష తండ్రి పక్కీర్ మహమ్మద్ లొల్లెటీ రమేష్, గోపాల్‌పూర్ గ్రామంలో బుర్ర రాజేష్‌లు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని సోమవారం మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, వారి ఆత్మకి శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్‌తో పాటు ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ, నగేష్, సింగల్ గుండు అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, వై.స్వామి, శేషగిరి, యశోధ, రాజేశ్వర్ రావు, తాళ్లపల్లి స్వామిరావు, సత్యనారాయణ రావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా రద్దు చేస్తే ఊరుకునేది లేదు

## బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్



*ములుగు, మే 6, ప్రభాతవార్త :*
పోరాడి సాధించుకున్న ములుగు జిల్లా ను రద్దు చేస్తే ఊరుకునేది లేదని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ అన్నారు. ములుగు జిల్లా రద్దు విషయంపై సోషల్ మీడియాలో వస్తున్న భిన్న ప్రకటనలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల కుదింపు వ్యవహారంలో ములుగు జిల్లా రద్దు చేస్తారనే విషయం సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయని, అదే జరిగితే ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. ములుగు జిల్లా రద్దు చేసే విషయంపై మంత్రి సీతక్క స్పందించి స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి భూపాలపల్లి జిల్లాగా ఏర్పాటు కాగా ములుగు రెవెన్యూ డివిజన్ భూపాలపల్లి జిల్లాలోకి వెళ్లిందని, ములుగు ను జిల్లా ఏర్పాటు చేయాలని ప్రజలు ఎన్నో పోరాటాలు చేయగా ముఖ్యమంత్రి కేసిఆర్ ములుగును 32 వ జిల్లా గా ప్రకటించారని, ములుగు జిల్లాను బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎంతగానో అభివృద్ధి చేశారని ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లాలో ఆదివాసీ గిరిజనులు, దళితులు, మైనార్టీలు, వెనుకబడిన ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారని అలాంటి జిల్లాను మరింత అభివృద్ధి చేసి ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు. ములుగులో ఆరోగ్య రీత్యా సరైన సదుపాయాలతో హాస్పిటల్ లో వైద్యులు లేక ఇప్పటికే జిల్లా ప్రజలు ఇబ్బందిపడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. ములుగు జిల్లాలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని, హన్మకొండ నుండి ములుగు, ఏటూరునాగారం ప్రాతంకు సరిపోను ఆర్టీసీ బస్సులు నడుపుతున్నారని జంపన్న నాయక్ తెలిపారు.

# ప్రతి పోలింగ్ స్టేషన్‌లో అన్ని సౌకర్యాలు సమకూర్చేలా చర్యలు తీసుకోవాలి

**-ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి**

**-పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 6 ః
ప్రతి పోలింగ్ స్టేషన్‌లో అన్ని సౌకర్యాలు సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు జిల్లాపరిషత్ స్కూల్ ఆవరణలో స్ట్రాంగ్ రూంలో ఈవీఎంల కమీషనింగ్ చేసి భద్రపరిచిన అనంతరం పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా సంబంధిత పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోలను సంప్రదించి సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని ఐకేపీ భవన్ నందు ఏర్పాటు చేసిన ఓటర్ స్పెషాలిటీ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది వినియోగించుకోవాలన్నారు. సెక్టార్ వారీగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లో సంబంధిత బీఎల్‌వోను ఫోన్ ద్వారా సంప్రదించి ప్రతి పోలింగ్ స్టేషన్‌లో మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్, ఓటు వేసే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక వసతి సౌకర్యాలు ఉన్నది లేనిది పరిశీలించుకోవాల న్నారు. ఈ నెల 9, 10 తేదీల్లో ప్రతి పోలింగ్ స్టేషన్ సందర్శించాలని సెక్టోరియల్ అధికారి మొదలుకొని ఎలక్షన్ డ్యూటీ పడిన సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలన్నారు. ఈ నెల 11 తేదీ సాయంత్రం ఎలక్షన్ డ్యూటీ పడిన సిబ్బంది అందరూ మణుగూరు మండల పరిషత్ హైస్కూల్ నందు హాజరు కావాలన్నారు. పోలింగ్ సామాగ్రి చేరవేసేందుకు 59 బస్సులు ఏర్పాటు చేసినట్లు, పోలింగ్ విధుల్లో 1500 మంది సిబ్బంది ఉంటారన్నారు. అందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. తదుపరి ఎన్నికలకు సంబంధించిన కార్యచరణ రూపొందించుటకు సలహాలు,




సూచనలు సెక్టోరియల్ అధికారుల సమక్షంలో ఎన్నికల విధుల్లో చేయాల్సిన విధివిధానాలు చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, ఏడూళ్ల బయ్యారం సీఐ కరుణాకర్, ఎస్సైలు సురేష్, కుమార్, తిరుపతి, రాజేష్, వెంకటప్పయ్య, రాజేందర్, టీఎస్ ఎస్పీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

*గంగారం, మే 6, ప్రభాతవార్త*
గంగారం-కొత్తగూడ మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని చింత గూడెం శివారు తాళ్లగుంపుకు చెందిన కల్తి సారయ్య గాయపడ్డ సంఘటన సోమవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. సారయ్య తన స్వంత పనులపై కొత్తగూడ వెళ్లి వస్తుండగా మార్గ మధ్యంలో అతను ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం అదుపు తప్పి పడిపోయింది. ఈ సంఘటనలో సారయ్య తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని 108లో ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# ములుగు వార్త

## కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు

*వెంకటాపూర్, మే 6, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించినట్లు ములుగు జిల్లా డిపిఎంఓ సాంబయ్య తెలిపారు. లెప్రసీ సర్వేలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని సబ్ సెంటర్ పరిధిలో 15 మందిని పరీక్షించగా అందులో ఒక కుష్టు వ్యాధి గ్రస్తున్ని గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. అవసరమైన మందులను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, ఏఎన్ఎంలు స్వప్న, కనకలక్ష్మి, ఆశ వర్కర్లు మాధవి, సౌజన్య, సరోజన, శోభ, ఇందిరా, కవిత, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి కుటుంబానికి ఆర్దిక సాయం అందజేత

*ఏటూర్‌నాగారం, మే 06, ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన 1వ వార్డుకు చెందని బాస బుల్లయ్య పిడుగుపాటుకు గురై ఆదివారం మృతి చెందగా, వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పరామర్శించి బుల్లయ్య దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బుల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్రబల్లి మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు గుడ్ల దేవేందర్, ఖలీల్ ఖాన్, జిల్లా అధికారి ప్రతినిధి ముక్కెర లాలయ్య, వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న యల్లయ్య, దేవులపల్లి విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు రాధిక, సరికొప్పుల శ్రీనివాస్, సర్వ అక్షిత్, మండల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు 14 ఎంపి సీట్లు ఖాయం

*గంగారం, మే 6, ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 ఎంపి స్థానాలు గెలిచి తీరుతుందని రాష్ట్ర స్త్రీశిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ సీతక్క స్పష్టం చేసారు. గంగారం మండలంలో సోమవారం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి అవుతారన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారికి సీతక్క కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసి ఈసం రమ, ఎంపిపి సువర్ణపాక సరోజన, వైస్ ఎంపిపి మూడిగ వీరభద్ర, మోగిలి, కొమురయ్య, విజయ్, అశోక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


# రిఫైనరి యాది మరిచిండ్రా

**గత ఎన్నికల హామీ గాలికొదిలిండ్రా**

**సాక్షాత్తూ జారె ఇచ్చిన మాట ఏమైందో**

**బిఆర్ఎస్‌కి ఆయుధమైన కాంగ్రెస్ మ్యానిఫెస్టో**





**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ అబ్యర్థి పేట నియోజకవర్గ పామాయిల్ రైతాంగానికి ఓ ప్రధానమైన హామీ ఇచ్చారు. ఇక్కడున్న రెండు పబ్లిక్‌రంగ సంస్థ ప్రాసెసింగ్ యూనిట్ల పరిధిలో సాలీనా గరిష్ఠంగా 3లక్షల మెట్రిక్ టన్నుల ముడిపామాయిల్‌ని గానుగ ఆడుతున్నారు. అప్పారావుపేట- అశ్వారావుపేట ఫ్యాక్టరీల్లో ఇంత పెద్దమొత్తంలో తెలంగాణా ఆయిల్‌ఫెడ్ వ్యాపార లావాదేవీలు నెరవుపుతున్నది. ఈ క్రమంలో వంటనూనెల ఉత్పత్తిపై రైతాంగం ఆశలు పెంచుకున్నది. అంటే ఇక్కడి యూనిట్లలో వచ్చే క్రూడాయిల్‌ని "రిఫైన్" చేయాలన్నమాట. అప్పుడు మాత్రమే ఎడిబుల్ ఆయిల్ సాధ్యమవుతుంది. ఈ ప్రక్రియ అందరికీ తెలిసిందే. 2016లో నాటి-ఈనాటి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కూడా "ఖమ్మం బ్రాండ్" అయిల్స్ పేరుతో అశ్వారావుపేట లోనే నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పాలని ప్రకటించారు కూడా. ఈ నేపధ్యాన్ని మళ్ళీ ఎందుకు గుర్తు చేయాల్సి వచ్చిందంటే., మొన్నటి ఎన్నికల్లో రైతాంగమందరి తరఫున జారె ఆదినారాయణ హామీ ఇచ్చారు. దీంతో ప్రతీ పామాయల్ రైతూ ఎప్పుడెప్పుడా అని కళ్ళల్లో వత్తులు పెట్టుకుని చూస్తున్నారు. ఇది వస్తే స్థానిక యువతకు ఉపాధి దొరుకుతుంది. ఇలా అనేక ప్రయోజనాలున్నాయి. కాబట్టి అశ్వారావుపేట నియోజకవర్గంలో "పామాయిల్ రిఫైనరి" ఖచ్చితంగా స్థాపించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం బలంగా కోరుతున్నది. ఈ ప్రాధాన్యతను గుర్తించిన కాంగ్రెస్ అబ్యర్థి ఆమేరకు మాట ఇచ్చారు. ఎలాగైనా శ్రమించి రిఫైనరి తెస్తాన న్నారు. నెలలు గడుస్తున్నాయి. కాలం కళ్లముందే అలా కరిగిపోతున్నది. ఈ శుద్ధి కర్మాగారపు ఊసు మాత్రం లేకుండా పోయింది. అసలు తెస్తారా తేరా ? తెస్తే ఎప్పటిలోగా సాధ్యమవు తుంది ? తేలేకపోతే అందుకు కారణాలేమిటి ? అనే విషయాల్ని రైతులకు ప్రజలకు పాలకులు వివరించి చెప్పాలి. రాజకీయాల్లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాలి. అందరూ మీవైపే చూస్తున్నారు.

**కాంగ్రెస్ హామీలు బిఆర్ఎస్‌కి ఆయుధాలు**

వచ్చాక వందరోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిపారేస్తామన్న కాంగ్రెస్ హెచ్చులు ప్రస్తుతం ప్రతిపక్ష బిఆర్ఎస్‌కి ఆయుధంగా మారింది. ఎంపి ఎన్నికల్లో దీన్నే ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. గడపగడపకూ వెళ్లిమరీ సామాన్యులకు గుర్తు చేస్తున్నారు. అందులో ముఖ్యాంశాలను ప్రస్తావించాలి. రైతుబంధు రూ.1500లకు పెంచుతామన్నారు. పాత రూ.10వేలు కూడా సక్రమంగా ఇవ్వడంలేదని దుమ్మెత్తిపోస్తున్నారు. రూ.500లకే వంటగ్యాస్ పథకంమీద కూడా ప్రజల్లో ప్రబలిన అపనమ్మకాన్ని నొక్కివక్కాణిస్తున్నారు. మేమొస్తే రూ.2లక్షల రుణమాఫీ ఇస్తాం, ఈలోగా కొత్త అప్పులు కూడా చేసుకోమని బీరాలు పలికి, చివరికి చేతులెత్తేసిన సంగతులు పూసగుచ్చి చెబుతున్నారు. ధాన్యానికి రూ.500ల బోనస్ ఎక్కడుందని నిగ్గదీస్తున్నారు. కళ్యాణలక్ష్మి తులం బంగారం సంగతి సరేసరి. ఈమధ్య తాజా సర్కార్ పంచిన చెక్కులు కూడా గతంలో మెచ్చానాగేశ్వరరావు తెచ్చినవేనని ప్రచారం చేస్తున్నారు. ప్రతీ మహిళకు నెలకు రూ.2500 ఎప్పుడిస్తారని ప్రశ్నిస్తున్నారు. వీళ్ళు అంటున్నారని కాదుగానీ, త్రిఫేస్ విద్యుత్ అంతరాయం చాలా చోట్ల ఇబ్బంది పెడుతున్నది. వ్యవసాయ మోటార్లు-స్టార్లర్లు కాలిపోతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. ఇలా ఒకటికాదు ప్రతీదీ అధికార కాంగ్రెస్‌కి ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో అశనిపాతమై కూర్చుంది. ఎవరు గెలుస్తారు-ఎవరు ఓడిపోతారు అనే విషయాలను ఎవరూ ఊహించలేరు. అది ప్రజల చేతుల్లో ఉన్నది కదా. కాకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక సతమతమవుతున్నారు.

# ఈవీఎంలు భద్రపరిచే ప్రక్రియ పూర్తి

**-ఎన్నికల సిబ్బంది తమ ఓటును ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో నమోదు చేసుకోవాలి**

**-ఎన్నికలు సజావుగా జరగడానికి కృషి చేయాలి**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

మహబూబాబాద్ (ఎస్టీ) పీసీ పరిధిలోని 119 -భద్రాచలం (ఎస్టీ) అసెంబ్లీ సెగ్మెంట్‌లలో 176 పోలింగ్ స్టేషన్‌లకు గాను ఈవీఎంలను కమిషనింగ్ చేసి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి డా.ప్రియాంక ఆల అన్నారు. సోమవారం భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఈవీఎంలు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ప్రజాప్రతినిధులు, భద్రతా సిబ్బంది సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తాళాలు వేసి ఈవీఎం మిషన్‌లు, బీయూలు, సీయూలు, వీపీ ప్యాట్లు అన్ని సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించి, ప్రత్యేక సెక్టార్లు ఏర్పాటు చేసి, సెక్టార్ అధికారులు, వారి సిబ్బంది సహకారంతో సెక్టర్, పీసీ వైజ్‌గా ఈవీఎం కమిషనింగ్ చేసి డిస్ట్రిబ్యూషన్ ముందు స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచడం జరిగిందని అన్నారు. ఇంజనీర్ల సమక్షంలో జాగ్రత్తగా పరిశీలించి 23 మంది అభ్యర్థుల ఓట్లు వేసే బ్యాలెట్ పేపర్, నోటాతో కలుపుకుని 24 అంకెలు ఉన్న బ్యాలెట్ పేపర్ అంటించి, మిషన్‌లు అన్నియూ సక్రమంగా పనిచేస్తున్నదని, లేనిది పరిశీలించి జాగ్రత్తగా సీలు వేసి స్ట్రాంగ్ రూమ్‌కు చేరవేయడం జరిగిందని అన్నారు. స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఈవీఎం మిషన్‌లను, మార్క్‌పోల్‌ను ఆమె పరిశీలించారు. సెక్టరల్ ఆఫీసర్‌లు, పీవోలు, ఏపీవోలు, సపోర్టింగ్ సిబ్బంది, పోలింగ్ తేదీకు ముందు రోజు ఈవీఎం మిషన్‌లను పోలింగ్ మెటీరియల్ తీసుకుని వెళ్ళే రోజు మాత్రమే ప్రజాప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరవాలని, అంత వరకు సీఆర్పీఎఫ్ జవాన్లు, పోలీసుల రక్షణలో 24 గంటలు కపలా కాయడంతో పాటు స్ట్రాంగ్ రూమ్ పరిసరాలు, స్ట్రాంగ్ రూమ్ దగ్గర సీసీ కెమెరాల నిఘా నీడలో బయటి వారు ఎవరు లోపలికి రాకుండా భద్రతా సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో నమోదు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న సెక్టరల్ ఆఫీసర్‌లు పీవోలు, ఏపీవోలు, సపోర్టింగ్ సిబ్బంది, ఏఆర్‌వో సూచనలను పాటిస్తూ తమకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించాలని, ఎటువంటి పొరపాటులకు, నిర్లక్ష్యానికి తావు లేకుండా పోలింగ్ సిబ్బంది తమ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి ఎన్నికలు సజావుగా జరగడానికి కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఆర్‌వో దామోదర్‌రావు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై విజయలక్ష్మి, సెక్టోరల్ అధికారులు, సీసీ రామ్‌నాయక్, సపోర్టింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఈవీఎం కమీషనింగ్‌ను పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 6 - ప్రభాతవార్త:**

సోమవారం కొత్తగూడెం రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అత్యంత పకడ్బందీగా ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను చేట్టాలని అధికారులను ఆదేశించారు. ఒక్కొక్క ఈవీఎంల కమిషనింగ్‌కు ఎంత సమయం పడుతుంది, ఎంత మంది సిబ్బందిని కేటాయించారు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల కమిషనింగ్ కీలకమని అన్నారు. కమిషనింగ్ చేసిన వాటికి మాక్ పోల్ చేయాలన్నారు. కమిషనింగ్‌లో ఏదైనా సమస్య ఎదురైనా వెంటనే టెక్నికల్ సిబ్బందికి, మాస్టర్ ట్రైనర్ల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, తహసీల్దార్ పుల్లయ్య పాల్గొన్నారు.

## ఈవీఎంలను కమీషనింగ్ చేసి స్ట్రాంగ్ రూపంలో భద్రపరిచాం

**-పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 6 :**




ఈవీఎంలను కమీషనింగ్ చేసి స్ట్రాంగ్ రూపంలో భద్రపరిచామని, సీఆర్‌పీఎఫ్, పోలీసు, సీసీ కెమెరా నిఘా నీడలో భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన సోమవారం కో-ఎడ్యూకేషన్ హైస్కూల్‌లో స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన పినపాక సెగ్మెంట్‌లను 250 పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంల కమీషనింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈవీఎంల కమీషనింగ్ చేసి స్ట్రాంగ్ రూంలో భద్రపరచడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులు, భద్రతా సిబ్బంది సమక్షంలో స్ట్రాంగ్ రూం తాళాలు తీసి ఈవీఎం మిషన్ల బీయూలు, సీయూలు, వీవీప్యాట్‌లు అన్ని సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించినట్లు తెలిపారు. 30 సెక్టార్లు ఏర్పాటు చేసి సెక్టార్ అధికారులు, పీవోలు, ఏపీవోలు వారి సిబ్బంది సహకారంతో సెక్టార్, పీఎస్‌ల వారీగా ఈవీఎంలు కమీషనింగ్ చేయడం జరిగిందన్నారు. బీయూలు 624, సీయూలు 312, వీవీ ప్యాట్‌లు 350, రిజర్వ్ మిషన్‌తో కలుపుకుని ఇంజనీర్ల సమక్షంలో జాగ్రత్తగా పరిశీలించి 23 మంది అభ్యర్థులు, నోటాతో కలిసి 24 ఓట్లు వేసే బ్యాలెట్ పేపర్ అంటించడం జరిగిందన్నారు. అన్ని మిషన్ల సక్రమంగా పని చేస్తున్నది లేనిది పరిశీలించి జాగ్రత్తగా సీల్ వేసి స్ట్రాంగ్ రూంకు చేరవేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అనంతరం సెక్టార్ వారీగా ఈవీఎం కమీషనింగ్ పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్ధార్ రాఘవరెడ్డి, ఎలక్షన్ డిటి నాగరాజు, ఈవీఎం నోడల్ ఆఫీసర్ ముజాహిద్, కృష్ణ, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఈవిఎంల కమీషనింగ్ పూర్తి చేయాలి

### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు, ప్రభాతవార్త :** ఈవిఎంల కమీషనింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలోని ఈవిఎం గోదాం లో జరుగుతున్న మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల ములుగు అసెంబ్లీ సెగ్మెంట్‌లోని ఈవిఎం, వివిప్యాట్, సియుల కమీషనింగ్ ప్రక్రియను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్రా మిశ్రా, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి పి.శ్రీజ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ 13 వ తేదీన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనున్న దృష్ట్యా ఈవిఎం గోదాంలో నిర్వహిస్తున్న ములుగు అసెంబ్లీ సెగ్మెంట్‌కు చెందిన బ్యాలెట్ యూనిట్స్ 768, కంట్రోల్ యూనిట్స్ 384, వివిప్యాట్స్ 430 లను 25 టేబుల్స్ ద్వారా ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేకు కమీషనింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కమీషనింగ్



ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని ఎన్నికల సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు విజయ భాస్కర్, రవీందర్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ విజయ కుమార్, ఇతర ఎన్నికల ప్రక్రియ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ల వెడల్పు పర్యవసానం..!

### -మహా వృక్షాలు పాయె..మాములు మొక్కలు నాటిరాయె!
### -సగం బతికితే..సగం ఎండిపోయాయి

**పరకాల-ప్రభాతవార్త:**

దినదినం రవాణా వ్యవస్థ అంతులేని రీతిలో పెరిగిపోతోంది.ఈ నేపథ్యంలో రహదారుల అభివృద్ధి చేయాల్సిన అవసరం పెరిగిపోయింది. దాంతో సింగల్ రోడ్డు సమయంలో రవాణా సౌకర్యం లేని ఆ సమయంలో కాలినడకన వివిధ ప్రాంతాలకు జనం వెళ్లేవారు.ఆ కాలంలో రోడ్డు ప్రక్కన మహావృక్షాలు ఉండేవి.ఆ చెట్ల నీడన కాసేపు విశ్రాంతి తీసుకుని మళ్లీ ప్రయాణం ప్రారంభించే వారమని ఆనాడు వృద్ధులు తలుచుకోవడం విశేషం.ఆ మహా వృక్షాలతో రోడ్డు మామిడి, జామ, అల్లనేరడు, సపోట చెట్లు ఉండేవని మార్గమధ్యలో ఆకలి వేస్తే ఆ ఫలాలను తెంపు కొని తినే వారమని చెబుతున్నారు.ప్రస్తుతం ఆ మహావృక్షాలు అద్రు శ్యమై డబుల్ రోడ్లు, ఫోర్ వేలాంటి రహదారులు నిర్మితమయ్యాయి. ప్రస్తుత వేసవిలో ఆ రహదారులు నిప్పులకుంపటిలా మారిపోయాయి.హరితాహారం పేర నాటిన మొక్కలు మాములుగా అలంకారప్రాయంగా మాత్రమే ఉన్నాయి. హరితహారంలో నాటిన మొక్కల్లోనూ ఆలనా పాలనా లేక సగం బతుకగా,



మిగతావి ఎండిపోయాయి.మహావృక్షాలు అంతమైపోవడంతో పర్యావరణ సమతుల్యం దెబ్బతింది.దాంతో ఉష్ణోగ్రత తీవ్రత రోజురోజుకు పెరిగి 47 డిగ్రీలకు చేరుకుంది.జనవాసాల మధ్య ఉన్న పెద్ద వృక్షాలు సైతం గృహ నిర్మాణ అవసరాలకు వినియోగించుకోవడం జరిగింది.గ్రామీణ ప్రాంతాల్లో కంటే కూడా పట్టణ ప్రాంతాల్లో వృక్ష సంపద ప్రాధాన్యత కూడా తగ్గిపోయింది.కొందరు స్థలాలు ఉన్నవారు తమ ఇంటి ఆవరణలో పూల మొక్కలు,పండ్ల మొక్కలు పెంపకానికి తప్ప నీడనిచ్చేలాంటి వృక్షాల పట్ల ఆసక్తి కనబర్చకపోవడం గమనార్హం.ప్రతి ఏటా వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉన్నాయి తప్ప తగ్గుముఖం పట్టిన దాఖలాలు లేవని అనుభవజ్ఞులు చెబుతున్నారు.కాగా మొక్కలు నాటండి..పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదం...నినాదంగానే మిగిలిపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిది.

# ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

### -స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న

**మహబూబాబాద్,మే6,ప్రభాతవార్త**

ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న అన్నారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు మున్సిపాలిటి పరిధిలోని ధర్మన్నకాలనీలో స్వీప్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుహక్కు వినియోగంపై ప్రచార రథాల సహాయంతో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న పురపాలక సంఘాలు, గ్రామపంచాయతీలు, కాలేజీలు, రైల్వేస్టేషన్‌లు, బస్‌స్టేషన్ల పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని ఆయా ప్రాంతాల వారిగా ప్రత్యేక అధికారులను నియమించి పకడ్బందీగా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల ప్రచార స్టార్ క్యాంపైనర్ జబర్దస్త్ రాజమౌళి, స్పెషల్ ప్రకటనలు, వాయిస్ మెసేజ్‌ల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రతి ఒక్కరు



ఓటు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారిని ప్రేమలత, సాంస్కృతిక సారథి బృందం సభ్యులు మెరుగు రవీందర్, బండ వెంకన్న, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

### -ప్రభుత్వ దావాఖానాలో నాణ్యమైన వైద్యం

**దుగ్గొండి, మే 6, ప్రభాతవార్త**

ప్రభుత్వ దావాఖాలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు.మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు పరీక్షలు చేశారు.ముందుగా బిపి, సుగర్, రక్తపరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకుంటే జన్మించే పాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం,రవాణాసౌకర్యం మందులు పారితోషకం ప్రభుత్వం అందిస్తుందన్నారు.గ్రామీణా ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్విని యోగం చేసుకోవాలన్నారు.ఈ వేసవిలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు.సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, మంజుల హెల్త్ అసిస్టెంట్ రహ్మాన్,సరస్వతి, హేమలత, సరిత, ప్రభావిత, విజయ, ఆశాలు రాధిక, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సిబ్బందికి ఎండ తీవ్రత నుండి రక్షణ కల్పించాలి

### జాక్టో ములుగు జిల్లా చైర్మన్ ఏళ్ల మధుసూదన్

**ములుగు, మే 6, ప్రభాతవార్త :**



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలకు పైనే నమోదవుతున్న నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి ఎండల తీవ్రత నుండి రక్షణ కల్పించాలని జాక్టో ములుగు జిల్లా చైర్మన్ ఏళ్ల మధుసూదన్ ఎన్నికల కమీషన్‌కు రాష్ట్రంలో ఈ నెల 13 న జరగనున్న లోక్‌సభ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ ఉపాధ్యాయులకు అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలనీ, ఎన్నికల సిబ్బందిని పోలింగ్ స్టేషన్‌లో తీసుకెళ్లే వాహనాలు ఎక్కువ సంఖ్యలో అందుబాటులో ఉంచాలని, సిబ్బందికి వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల్లో, చల్లని త్రాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మధుసూదన్ అధికారులను కోరారు.

# కీలకం కానున్న యువ ఓటర్లు !

### -అభ్యర్థి భవిత యువత గుప్పిట్లో!
### -చక్రం తిప్పేది వారే!

**పరకాల-ప్రభాతవార్త:**

ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో యువ ఓటర్లు కీలకం అయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి.అసెంబ్లీ ఎన్నికల ముందే యువతీ యువకులు ఓటు నమోదు చేసుకున్నారు.అలాగ లోక్‌సభ ఎన్నికల సమయానికి వయోపరిమితి పొందడంతో మరి కొంతమంది కొత్త ఓటర్లుగా జాబితాలో చేరిపోయారు.ఈ క్రమంలో అభ్యర్థులు భవిష్యత్తు యువత గుప్పిట్లో నిక్షిప్తమై ఉందనే చర్చ కొనసాగుతోంది.ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు టాం..టాం చేస్తున్నారు.పౌరుడి అస్థిత్వానికి ప్రతీక అని ప్రచారం చేయడం విశేషం.ప్రస్తుత యువత, నిరుద్యోగ యువత అనేక నిరాశ నిస్పృహల్లో కొట్టు మిట్టాడుతున్నారు. భవిష్యత్తు భరోసా కల్పించే పార్టీ అభ్యర్థి పట్ల మాత్రమే మొగ్గు చూపేలా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.కొత్త ఓటర్ల కంటే నిరుద్యోగ యువత నిరుద్యోగ భృతి పట్ల ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. బిఆర్ఎస్ పాలనలో రాకముందు ప్రతి నిరుద్యోగికి రూ. 3వేలు భృతి అందిస్తామని ప్రకటించి, తన పదేండ్ల పాలనలో ఒక్కసారి కూడా భృతి ఊసెత్తలేదు.కాంగ్రెస్ పార్టీ కూడా అసెంబ్లీ ఎన్నికలకు నిరుద్యోగ భృతి అందిస్తామని,ఎన్నికల తొలి ప్రచార సభలో హామీ వర్షం కురిపించింది.కాగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆరు గ్యారంటీల మాట తప్ప నిరుద్యోగ భృతి మాట ఊసెత్తకపోవడం గమనార్హం.అలాగే బిజెపి కూడా యువతను ఆకర్షించుకోవడానికి పలు పథకాలను ప్రకటించింది.ఈ క్రమంలో యువత ఓటు ఎంతో ప్రాధాన్యత సంతరించుకోనుంది.అందుకే ఈ లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో చక్రం తిప్పేది యువ ఓటర్లేనని పలువురు అభి ప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

### వడగండ్ల వానకు దెబ్బతిన్న

# పంటల పరిశీలన

**వనపర్తింపహలపేట, మే 6, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన వడగండ్ల అకాల వర్షానికి పంట నష్టపోయిన పంటలను హార్టికల్చర్ అధికారి రాకేష్ సోమవారం పరిశీలించారు.మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన బొప్పాయి పండ్లతోట రైతు కొత్త వెంకటరంగారెడ్డికి చెందిన 2ఎకరాల బొప్పాయి పండ్లతోట గాలివానకు పూర్తిగా నేలమట్టమైందన్నారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పంటనష్టాన్ని అంచనా వేసి నివేదిక పంపనున్నట్లు తెలిపారు.పంటనష్టపోయిన రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఫార్మసిస్ట్‌లకు త్వరలోనే మంచి వేతనాలు

**- స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్**

*వరంగల్ కలెక్టరేట్, మే 6, ప్రభాతవార్త:*

తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ హన్మకొండ, వరంగల్ జిల్లాల కమిటి సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కాన్ఫరెన్స్ హల్ నందు హన్మకొండ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ..2వ పి.ఆర్.సి కమిటీకి చక్కని రీప్రజెంటేషన్ ఇచ్చినామని, గత 35 సం॥లుగా పి.ఆర్.సిలలో మాకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, మా యొక్క విద్యార్హతలు, మా యొక్క విధులు పరిగణలోకి తీసుకుని మాకు న్యాయం చేయాలని చక్కగా నివేదించడం జరిగింది. పి.ఆర్.సి కమిటీ అధికారులు కూడ సానుకూలంగా స్పందించి తప్పకుండా న్యాయం చేస్తామని హామి ఇచ్చినారు.. ఫార్మసిస్టులకు త్వరలోనే మంచి జీతభత్యాలు వస్తాయని ఆశిస్తున్నామని అలాగే ప్రభుత్వం నుండి త్వరలోనే ఫార్మసి ఆఫీసర్‌గా గెజిట్ ద్వారా ఉత్తర్వులు రావడానికి కృషి చేస్తున్నామని, ఫార్మసిస్టులందరికి ప్రమోషన్లు రావడానికి కృషి చేస్తున్నామని, ఆర్.బి.యస్.కె, యూ.పి.హెచ్.సి, 104, యన్.హెచ్.యం, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, ఆయుష్, వివిధ ఏజెన్సీల ద్వారా పనిచేస్తున్న ఫార్మసిస్ట్ అందరకి రెగ్యులర్ వారికీ ఇస్తున్న విదంగా బేసిక్ పే ఇవ్వాలని అలాగే జాప్యం లేకుండా ప్రతీ నెల మొదటి తేదీన జీతాలు ఇవ్వాలని, ఫ్వార్మసిస్ట్స్ అందరినీ రెగ్యులర్ చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ



సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ నీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్‌బాబు, వరంగల్ జిల్లా కార్యదర్శి ఆడుప వెంకట రమణను ఘనంగా సన్మానించినారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కార్యదర్శి ఆడుప వెంకట రమణను ఘనంగా సన్మానించినారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు దేవం భట్ల ప్రకాష్‌రావు, వరంగల్ జిల్లా కార్యదర్శి వెంకట రమణ, హన్మకొండ జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అవినాష్, అసోషియేషన్ నాయకులు నార్ల వేణు, సూరయ్య, విజయలక్ష్మి, జాన్సీలక్ష్మి, శ్రీదేవి, సునీత, జి.సతీష్, సంతోష్, సతీష్, అనిల్, నీలిమ దేవి, సూర విజయ, అన్వేష్, అనూష, అనిత, మమత, సుభాషిణి, వెంకన్న, సృజన, సరలా రాణి, సుధారాణి, విజేత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**- వరంగల్ జిల్లా ఎన్నికల అధికారివ్రరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పి. ప్రావీణ్యం**

**- క్షేత్ర స్థాయిలో కమిషనింగ్ మాక్ పోల్‌ల పరిశీలన**

*వరంగల్ కలెక్టరేట్, మే 6, ప్రభాతవార్త:*

ఈవీఎం కమిషనింగ్ మాక్‌పోల్ ప్రక్రియలు సజావుగా నిర్వహించాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం వరంగల్ పార్లమెంట్ పరిధిలోని వరంగల్ (తూర్పు), వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్‌లో కొనసాగుతున్న ఈవిఎంల కమిషనింగ్, మాక్ పోల్ ప్రక్రియలను రిటర్నింగ్ అధికారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ...ఎన్నికల సంఘం మార్గ నిర్దేశనాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాలను (ఈవీఎం) సిద్ధం చేయడానికి నిర్వహించే కమిషనింగ్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల సమక్షంలో వారి అంగీకారంతో 5 శాతం ఈవీఎంలను ర్యాన్ డమైజేషన్ ఎన్నుకున్న పోలింగ్ కేంద్రాల వారిగా మాక్‌పోల్ నిర్వహించడం జరిగిందని ఇందుకు గాను పార్లమెంట్ సెగ్మెంట్లో గల వివిధ





అసెంబ్లీ నియోజకవర్గాలలో సంబంధిత ఏఆర్‌ఓల సమక్షంలో ప్రత్యేకమైన టీమ్‌ల ద్వారా ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1000 ఓట్లు వేసి పోటీ చేయు అభ్యర్థులకు ఓట్లు సరిగా పడినవో లేదో తెలుసుకోవడానికి వివి ప్యాట్‌లో గల రిసిప్ట్ లద్వారా నిర్ధారణ చేసి రికార్డులో నమోదు చేయడం జరిగిందని ఇట్టి విధానంలో నమోదైన ఓట్లను ఆయా పార్టీల ప్రతినిధులు సరి చూసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, ఏఆర్‌ఓలు అశ్విని తానాజీ వాకడే, సిదం దత్తు, వరంగల్ ఖిల్లా వరంగల్ తహశీల్దార్‌లు ఇక్బాల్ నాగేశ్వరరావు, నాయబ్ తహశీల్దార్‌లు, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఈవీఎంల కమిషనింగ్‌ను పూర్తిచేయాలి

*మొదటి పేజి తరువాయి :*

ఈవీఎంల కమిషనింగ్‌ను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఈనెల 13న జరగనున్న నేపథ్యంలో జిల్లాకేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జరుగుతున్న ఈవీఎం, వీవీప్యాట్‌ల కమిషనింగ్ ప్రక్రియను సోమవారం ఉపఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తోకలిసి జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ భాషా పరిశీ లించారు. ఈసందర్భంగా బ్యాలెట్ యూనిట్లు, వీవీప్యాట్లలో బ్యాలెట్ పేపర్, అభ్యర్థులకు కేటాయించిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును పర్య వేక్షించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా కమిషనింగ్ ప్రక్రి యను జాగ్రత్తగా నిర్వహించాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల వారీగా కమిషనింగ్ పూర్తిచేయాలన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలన్నారు. కమిషనింగ్ కేంద్రంలోని సీసీకెమెరాల పర్యవేక్షణలో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనగామ నియోజకవర్గానికి చెందిన 278పోలింగ్ కేంద్రాలకు



సంబంధించి 25శాతం రిజర్వుతో కలుపుకొని 1042బ్యాలెట్ యూనిట్లు, 347కంట్రోల్ యూనిట్లు, 40శాతం రిజర్వుతో కలుపుకొని 389వీవీప్యాట్‌లను, 32టేబుల్స్ ద్వారా కమిషనింగ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో, ఆర్డీవో డి.కొమురయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, తహసీల్దార్ వెంకన్న, ఎన్నికల విభాగం అధికారలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సందడిలేని ఎన్నికల వాతావరణం

*పరకాల-ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి మరో 4రోజుల గడువు మాత్రమే ఉండగా,పరకాల నియోజకవర్గంలో ఎలాంటి ప్రచార ఆర్భాటాలు కనిపించడం లేదు.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై దాదాపు నెలరోజులు గడుస్తున్న ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బిజిపి,బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు ప్రచారం మాత్రం నిర్వహించడం లేదు.కాంగ్రెస్ పార్టీ నుండి డాక్టర్ కడియం కావ్య,బిజెపి నుండి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్,బిఆర్ఎస్ నుండి మారపల్లి సుధీర్ కుమార్‌లు పోటీ చేస్తున్న పరకాల నియోజక వర్గంలో ఎక్కడ ఎన్నికల వాతావరణం అనిపించడం లేదు.బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మే ళనాన్ని నిర్వహించి,బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకుల చేరికపై దృష్టి సారించింది. బిఆర్ఎస్ పార్టీ మాత్రం ఇప్పటివరకు ఆత్మీయ సమ్మేళనం తప్ప ప్రచారంలో పూర్తిగా వెనుకబడి ఉంది.శాసనసభ ఎన్నికలు జరిగి 5 నెలలు పూర్తయిన తరువాత లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నందున కిందిస్థాయి నాయకులు ప్రచారానికి దూరంగా ఉంటున్నారు.ముఖ్యనేతల ప్రచార సభలు లేక ఎన్నికల వాతావరణం కనిపించడం లేదు.ప్రచారానికి మరో 4 రోజుల గడువు ఉండడంతో రాజకీయ పార్టీల నాయకులు ఏ మేరకు ప్రచారాన్ని నిర్వహిస్తారో వేచి చూడాలి.ఎన్నికల ప్రచారానికి భానుడి ప్రతాపం తోడు కావడంతో ప్రచారానికి వెళ్లేందుకు కార్యకర్తలు జంకుతున్నారు.





## నిరంతరం కార్మిక సమస్యలపై పోరాటం

*భూపాలపల్లి, మే06, ప్రభాతవార్త*

సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) ముందుంటుందని ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో పలు రకాల కారణాలతో డిస్మిస్ అయిన కార్మికుల విషయంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టి యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేయటం జరిగిందన్నారు. ఈ విషయంలో స్పందించిన యాజమాన్యం కొన్ని నియమాలతో తిరిగి ఉద్యోగాలు ఇచ్చేందుకు అంగీకారం తెలిపిందని, ఎటువంటి నిభంధనలు లేకుండా డిస్మిస్ కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఎన్నికల కోడ్‌ను చూపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం లాభాల వాటాను కార్మికులకు ఇచ్చే విషయంలో వాయిదా వేయాలని కుట్రలు చేయగా కార్మికుల పక్షాన పోరాట కార్యక్రమాలను చేపట్టామన్నారు. దిగి వచ్చిన సింగరేణి సంస్థ ఎట్టకేలకు లాభాల వాటాను కార్మికుల ఖాతాలో వేయటం జరిగిందని వెల్లడించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*ఖానాపురం, మే 6, ప్రభాతవార్త*

మండల ంలోని అశోక్ నగర్, అయోధ్య నగర్ గ్రామంలో ధాన్యం కొను గోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి



తక్కెళ్లపల్లి రవీందర్ రావు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో సాయిలు, రాములు, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**మామిడితోట రైతులను, ఇండ్లు కూలిపోయిన**

## బాధితులను ఆదుకుంటాం

**- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

*పాలకుర్తి, మే 6 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో వివావిల, మంచుప్పుల, గుడికిందితండా గ్రామాలలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి దెబ్బతినన పంటలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈసంద ర్భంగా రైతులు ఎవరూ అధైర్యపడవద్దని అందరికి అండగా ప్రభుత్వం ఉంటుందని భరోసా కల్పించారు. ఈదురుగాలులతోపాటు వడగండ్ల వర్షానికి మామిడిరైతులకు అపారనష్టం వాటిల్లిందని, పేదల ఇండ్ల పైకప్పులు ఈదురుగాలులకు లేచిపోవడంతోపాటు కూలిపోయాయని, బాధి తులను ఆదుకు నేందుకు సత్వర చర్యలు చేపడుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈసంద ర్భంగా నష్టపోయిన బాధితులను నుంచి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వడగండ్ల వర్షానికి ఈదురు గాలులకు నష్టపోయిన మామిడి రైతులకు, పంట రైతులకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేదిక అందచేస్తామని తెలిపారు. రైతులు ఎవరూకూడా అధైర్యపడవద్దన్నారు. కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సీనియర్ నాయకులు నిరంజ న్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మాజీ మార్కెట్‌చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సురేష్‌నాయక్, కుమార్, రాజేష్‌నాయక్, హరీష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# రక్షణకోసం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లితే విడదీసి పంపిన పోలీసులు..!

**- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించిన ప్రేమికులు**

**- ముగ్గురు ఎస్ఐలపై చర్యకు ప్రేమికుల డిమాండ్**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రేమించుకుని దేవుని సన్నిదానములో వివాహం చేసుకున్న మేజర్‌లు అయిన ప్రేమికులు రక్షణకోసం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లితే స్థానిక పోలీస్‌స్టేషన్‌లోని ఎస్ఐలు ముగ్గురు ఒక్కటైన జంటను విడదీసీ మెడలోని తాళి, మట్టెలను బలవంతంగా తీయించిన సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. దీంతో సోమవారం ఇద్దరు ప్రేమికులు జనగామ జిల్లాకేంద్రంలోని జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేసి నిరసన తెలిపారు. సంఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన గుండమాల అఖిల్ (22) వరికోత మిషన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అలాగే మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఫతేపూర్ గ్రామానికిచెందిన గాదె కీర్తి వీరిద్దరు కూడా గత మూడేళ్లుగా ప్రేమించుకుంటున్నారని, పెళ్లి చేసుకోవాలని నిర్ణయం తీసుకొని గతనెల ఏప్రిల్ 29న చిల్పూర్ మండలకేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో వివాహం చేసుకున్నారు. అదేరోజు పెళ్లికుమార్తె గాదె కీర్తి బంధువులు పెళ్లికుమారుడైన గందమల అఖిల్‌పై దాడిచేస్తారనే విషయం తెలిసి మేజర్లమే కదా అని రక్షణకోసం వివాహం చేసుకున్న రోజే మధ్యాహ్నం పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసులను ఆశ్రయించారు. కాగా, సాయంత్రం పాలకుర్తి ఎస్ఐలు సాయిప్రసన్నకుమార్, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్ బయట మాట్లాడుకోవాలని చెప్పారన్నారు. అనంతరం కొద్దిసేపట్టికి స్టేషన్‌లోనే పక్కగదిలోకి తమను తీసుకెళ్లిన ఎస్ఐ సాయిప్రసన్నకుమార్ తనవద్దకు వచ్చి తనబూటుకాలుతో పొట్టలో, పక్కటెముకలపై తన్నాడని అఖిల్ ఆరోపించారు. అనంతరం ముగ్గురు ఎస్ఐలు అయిన సాయిప్రసన్నకుమార్, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్‌లు తనను దుర్భాషలాడుతూ తన భార్య మట్టెలు,తాళి తన చేతనే తీయించి తన భార్య అయిన కీర్తితో సంతకం చేయించి వారి తల్లిదండ్రులతో బలవంతంగా పంపించారని ఆరోపించారు. కాగా, అదేరోజు రాత్రి 11.30గంటల వరకు తనను పోలీస్‌స్టేషన్‌లో ఉంచుకొని తిరిగి పంపించి వేశారని తెలిపారు. ఈ



విషయమై మేజర్లమైన తమపై దుర్భాషలాడి తాను హిందూసాంప్రదాయ ప్రకారం వివాహం చేసుకున్న తన భార్యను నన్ను విడగొట్టాలని చూసిన సదరు ఎస్ఐలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. వీరిపై చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, వరంగల్ పోలీస్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# జిల్లా సబ్‌జైల్‌ను సందర్శించిన సీనియర్ సివిల్‌జడ్జి విక్రమ్

*జనగామ టౌన్, మే 6 ప్రభాతవార్త :*



జైల్‌లో ఉన్న ఖైదీలకు తప్పకుండా అడ్వకేట్లు ఉండితీరాలని, అడ్వకేట్ లేనివారికి తక్షణమే ఉండేవిధంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌కు జిల్లా న్యాయసేవాధికారి సంస్థ, కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ఆదేశించారు. జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి డి.రవీంద్రశర్మ, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ హైదరాబాద్ వారి ఆదేశానుసారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ సోమవారం జనగామ జిల్లా సబ్‌జైల్‌ను సందర్శించారు. ఈసందర్భంగా సబ్‌జైల్‌లో ఉన్న ఖైదీలకు లీగల్ అవేర్నెస్ క్యాంపు నిర్వహించారు. ఇందులో భాగంగా ఖైదీలతో మాట్లాడి వారికి లీగల్‌గా ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకునానన్నరు. అక్కడ ఉన్న ఖైదీలకు తప్పకుండా అడ్వకేట్లు ఉండితీరాలని, అడ్వకేట్ లేనివారికి తక్షణమే ఉండేవిధంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌కు ఆదేశించారు. బాధితులకు అడ్వకేట్ లేకపోయినా అక్కడి తోటి ఖైదీలతో ఏమైనా ఇబ్బంది ఉన్నా లేదా జైలు సిబ్బందితో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ కంప్లైంట్ బాక్స్‌లో లెటర్ వేయగలరని తెలిపారు. వందకి వందశాతం అడ్వకేట్లు ఖైదీలకు ఉండి తీరాలని అన్నారు. మెడికల్‌గా ఇబ్బంది పడుతున్న ఖైదీలకు డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. వారికి సరైన వైద్యం వెంటనే అందించాలన్నారు. ఈసందర్భంగా అక్కడికి వచ్చే వైద్యులతో మాట్లాడారు. అదేవిధంగా జైలు సిబ్బందికి రిజిస్టర్లు మెయింటనెన్స్ చేయాలని సూచించారు.

# దెబ్బతిన్న పంటలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*పాలకుర్తి, మే 6 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం మంచుప్పుల గ్రామం గుడికుంటతండాలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను, రైతులు పొలాలు, చెలకల వద్దకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా రైతులకు ధైర్యం చెప్పి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుబంధు రైతుకు పెట్టుబడి దుక్కి దున్నేటప్పుడు కలుపు తీసేటప్పుడు ఇవ్వాలి కానీ వడ్లు వచ్చాక పంట నష్టపోయాక వేస్తే రైతులు ఏం చేసుకునేదని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. రైతుబంధు వేస్తామని కాదు వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలని ఆయన డిమాండ్‌చేశారు. కేసీఆర్ రైతుబంధుకింద 11సార్లు 72వేల కోట్ల రూపాయలు ఇచ్చాడని, కరోనా విపత్తుల్లోనూ ఆపలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద 15వేలు ఇస్తామని ఇప్పుడు 5వేలు కూడా ఇవ్వడంలేదని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు పంటనష్టం రూ.10వేలు నష్టపరిహారం ఇచ్చామన్నారు. ఇప్పుడు పెట్టుబడి పెరిగిందని, ప్రభుత్వం రైతులకు రూ.15వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. చేతికొచ్చిన పంట మామిడిపండ్లు దెబ్బతిన్నాయని, వరిధాన్యం తడిసిపోయిందని, వెంటనే ప్రభుత్వం అధికారులకు చెప్పి సర్వేలు చేయించి ప్రతీ ఎకరాకు రూ.15వేలు నష్టపరిహారం అందించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నికలకోసం డ్రామాలు ఆడకుండా ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇండ్లు దెబ్బతిన్నాయని, పశువులు, గొర్రెలు చనిపోయాయని, కరెంట్ పోల్స్ పడిపోయాయని, వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, మాజీసర్పంచ్ వీరమనేని యాకాంతరావు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# జిల్లాలో వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**-జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశాల మేరకు సోమవారం జిల్లాకేంద్రంలోని పలు మండలాల్లోని కొనుగోలు కేంద్రాలలో అకాలవర్షం కారణంగా తడిసిన ధాన్యంను జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం, కొడకండ్ల మండలంలోని మొండ్రాయి, పాకాల, నరసింగాపురం పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాలు, పాలకుర్తి మండలంలోని వావిలాల, మల్లంపల్లి, మంచుప్పుల, ఎల్లరాయిని తొర్రూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట, కృష్ణాజీగూడెం, పీపీసీ కేంద్రాలు, స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఇప్పగూడెం కొనుగోలు కేంద్రాలు, రఘునాథపల్లి మండలంలోరి గోవర్ధనగిరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎక్కడా కూడా ధాన్యం తడవలేదని పేర్కొన్నారు. అకాల వర్షం దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఓపీఎంఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. అనంతరం దేవరుప్పుల మండలంలోని అనంతరామ ఇండస్ట్రీస్ ను సందర్శించి మాట్లాడారు. అదనంగా హమాలీలను నియమించుకుని ఎటువంటి ఆలస్యం లేకుండా ధాన్యం బస్తాలను వెంటనే అన్‌లోడింగ్ చేయాలన్నారు. రోజువారి సీఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులు అకాలవర్షం కారణంగా ధాన్యం తడిస్తే ఏరైతుకూడా అధైర్యపడవద్దని, కొనుగోలు కేంద్రంలోకి తీసుకవచ్చిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెఇపారు. ఈ కేంద్రాల పర్యవేక్షణలో డీఎంసీఎస్ ప్రసాద్, డీసీఓ రాజేందర్‌రెడ్డి, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో ఈవీఎం, వీవీప్యాట్ల కమిషనింగ్ ఎంతోకీలకం

**-జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని పాలకుర్తి మండలకేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఈవీఎం, వీవీప్యాట్‌ల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, ఏఆర్వో, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌లతో కలిసి వరంగల్ -15(ఎస్సీ) పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఈవీఎం, వీవీప్యాట్ల కమిషనింగ్ ప్రక్రియ ఎంతో కీలకమని పేర్కొన్నారు. కమిషనింగ్ చేసే ముందు ప్రతీ ఈవీఎం, వీవీప్యాట్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. బ్యాలెట్ యూనిట్లలో అభ్యర్థులు గుర్తులు స్పష్టంగా కనిపించేలా బ్యాలెట్ పేపర్‌ను సక్రమం అమర్చాలన్నారు. అదేవిధంగా కంట్రోల్‌యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లకు ట్యాగింగ్ చేసేటప్పుడు పోలింగ్‌కేంద్రాల నంబర్లను జాగ్రత్తగ ఆపరిశీలించి సీల్ వేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ వివరిస్తూ పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన 296పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 25శాతం రిజర్వుతో కలుపుకుని 1110బ్యాలెట్ యూనిట్లు, 370కంట్రోల్ యూనిట్లు, 40శాతం రిజర్వుతో కలుపుకొని 414వీవీప్యాట్‌లను 36టేబుల్స్ ద్వారా కమిషనింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశం, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం చేపడుతున్న భూమిపై ప్రభుత్వ అధికారుల విచారణ తర్వాతే చేపట్టాలి

నర్సంపేట,మే 6, ప్రభాతవార్త

నీటి పారుదల శాఖకు అప్పగించిన భవనాన్ని అక్రమ నిర్మాణం చేపడుతున్న భూమిపై ప్రభుత్వ అధికారుల విచారణ తర్వాతే చేపట్టాలని దళిత ప్రజా సంఘాల జేఏసీ బీసీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేశారు.సోమవారం నీటిపారుదల శాఖకు అప్పగించిన భవనం ముందు నిరసన ధర్నా చేశారు.నిరసన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దళితరత్న కల్లెపల్లి ప్రణయ్ దీప్, దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్,జనత యూత్ అధ్యక్షులు శ్రీ రామోజీ మురళీ,13వ వార్డు ప్రజలు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక గాంధీనగర్ 13వ వార్డులోని గత 5 సంవత్సరాల క్రితం గొప్ప మనసుతో దొడ్డ మోహన్ రావు తన తల్లి



దొడ్డ పారిజాతం పేరు మీద ఉన్న హౌస్ నెంబర్ 1-712/1 గల ఇంటికి భవనం అప్పటి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కి ఇంటి తాళం హ్యాండ్ వర్క్ చేయడం జరిగింది.ఇట్టి భవన నీటిపారుదల శాఖ కార్యాలయం కొరకు ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది.ఇట్టి భవనం కొంత శిథిల వ్యవస్థలో ఉండడం వల్ల,నీటి పారుదల శాఖవారు కొత్త భవనం మంజూరు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఇట్టి కాలయాపనలో భాగంగా ఈ భవనం ఖాళీగా ఉండటం వల్ల కొంతమంది ప్రవేట్ వ్యక్తులు ఇట్టి విలువైన స్థలం భవనం మీద కన్నేసి నర్సంపేట పట్టణ ప్రజలను నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మోహన్ రావుకి చెడ్డ పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో అతనే అమ్మేడని,అతను కలెక్టర్‌కు తాళమే ఇవ్వలేదని,ప్రభుత్వానికి హ్యాండ్ వర్క్ చేయలేదని ఒకవేళ చేసిన తీసుకుంటే తప్పేముందని మోహన్ రావుకి చెడ్డ పేరు తీసుకువస్తూ ఆ భవనానికి సంబంధించిన ఫర్నిచర్ కిటికీలు దర్వాజలు తీసుకుపోయిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## కీ.శే.ఆగమ్మకు మోకుదెబ్బ రమేష్ గౌడ్ నివాళులు

నర్సంపేట,మే 6, ప్రభాతవార్త



నర్సంపేట డివిజన్ సర్వాపురం గ్రామానికి చెందిన మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు, సర్వాపురం గౌడ్ సంఘం అధ్యక్షులు శీలం వీరన్నగౌడ్, కౌన్సిలర్ రాంబాబు గౌడ్, రాజు గౌడ్‌ల మాతృమూర్తి ఆగమ్మసోమవారం స్వర్గస్తులయ్యారు.ఆమె నివాసంలో కీ.శే.ఆగమ్మ పార్థీహ దేహంపై గౌడ జన హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కీ.శే.ఆగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,రాష్ట్ర నాయకులు సోల్తీ సారయ్యగౌడ్, గంప రాజేశ్వర్‌గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్, కార్యదర్శి కొండి రాము గౌడ్, గంధసిరి సామ్రాజ్యం గౌడ్,మేరుగు రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి దోస్త్ సహాయక కేంద్రం ప్రారంభం

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో జిల్లా స్థాయి దోస్త్ సహాయక కేంద్రంను సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ ప్రారంభించారు. దోస్త్ నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కల్గితే కళాశాలకు వచ్చి సహాయక కేంద్రంలో పరిష్కారం పొందగలరు.కళాశాలలో సహాయక కేంద్రంలోని విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుంది.డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తి కొరకు మే 6వ తేదీ నుండి రిజిస్ట్రేషన్స్ ప్రారంభం అయ్యాయని మరియు ప్రవేశాల ప్రక్రియ మూడు విడతల్లో జరుగుతుంది మరియు జులై 8వ తేదీ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు.విద్యార్థులు ఆధార్ కార్డు నెంబర్ మొబైల్ నెంబర్‌కు అనుసంధానమై ఉండాలి.దోస్త్ రిజిస్ట్రేషన్ కొరకు పదో తరగతి మెమో, ఇంటర్ రెండవ సంవత్సరం హాల్ టికెట్ నెంబర్,కుల ధ్రువ పత్రం,ఆదాయ ధ్రువ పత్రం(01.04.తేదీ తర్వాత తీయబడినవి),3వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్స్,ఆధార్ కార్డు నెంబర్,పాస్పోర్ట్ ఫోటో తీసుకురాగలరు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో టి.రమేష్, యల్.సత్యనారాయణ, డాక్టర్ బి విష్ణు కుమార్, డాక్టర్ ఐ.శివనాగశ్రీను, యం.సమ్మయ్య,యం.నరేందర్, డాక్టర్ బి.రమేష్, ఏ.లావణ్య, బి.ఎల్లయ్య మరియు దోస్త్ రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

## తొగర్రాయిలో బీరన్న బోనాలు

దుగ్గొండి, మే 6, ప్రభాతవార్త



మండలంలోని తోగర్రాయి గ్రామంలో గొల్లకురుమల ఆరాధ్యదైవం బీరన్న బోనాల పండుగ అంగరంగ వైభవంగ పూజలు నిర్వహించి మొక్కులను అప్పజెప్పారు. అనంతనం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బోనం ఎత్తుకుని ఆలయంకు వెళ్లి ఘనంగా పూజలు నిర్వహించారు.నియోజకవర్గ ప్రజలు చల్లాంగా ఉండాలని దేవున్ని వేడుకున్నారు.ఈ కార్యక్రమలో ఎంపిపి కాట్ల కోమలభద్రయ్య, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఆవుల నర్సింహ రెడ్డి, రాస చేరాలు, ఎర్రల్ల బాబు, మట్ట రాజు, కాగా మండలంలోని తొగర్రాయి గ్రామంతో సోమవారం గొల్లకురుమల సంఘం ఆధ్వర్యంలో బీరన్న స్వామి కామరాతి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, బోనం ఎత్తుకుని పూజలు చేసి మొక్కలు అప్పచెప్పుకున్నారు ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్ రావు, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోన్నం మొగిలి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్, తుమ్మలపల్లి మహేందర్, కోరే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ విద్యా సంస్థలో వేసవి శిక్షణా శిబిరం

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త



బాలాజీ విద్యా సంస్థలలో ఒకటైన బాలాజీ ఇంటిగ్రేటేడ్ టీచింగ్ స్కూల్,ద్వారాకపేట రోడ్,నర్సంపేటలో 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు వేసవి సెలవుల్లో ప్రత్యేకమైన శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిక్షణా శిబిరంలో భాగంగా యోగా, కరాటే,డాన్స్, అబాకస్, గేమ్స్(చేస్, క్యారమ్స్, క్రికెట్) మొదలగు వాటిలో ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఈ శిబిరంలో ప్రత్యేకంగా పిల్లల మానసిక సాంస్కృతిక వికాసానికై ప్రత్యేకంగా భగవద్గీత బోధన చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ డా.రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో విద్యార్థినీ విద్యార్థులను సెల్ ఫోన్‌కి దూరంగా ఉంచుతూ వారి మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి యోగా,కరాటే లాంటివి ఎంతగానో ఉపయోగపడుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డా.వనజ మాట్లాడుతూ పిల్లల వ్యక్తిత్వ వికాసానికి,శాశ్వత మానసిక అభివృద్ధికి భగవద్గీత బోధన ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి శిక్షణా శిబిరాలను తల్లిదండ్రులు వినియోగించుకుని వారి పిల్లల వ్యక్తిత్వ వికాసానికి మరియు మానసిక అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

నెక్కొండ, మే 6, ప్రభాతవార్త



నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన 70 టిఆర్ఎస్ పార్టీ కుటుంబాలు సోమ వారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు.టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు సత్తూరి కవిత, చిదురబోయిన సమ్మయ్య,మంకాల నరసయ్య, నరసింగం, ఏకాంబరం, మొగిలి, శ్రీదేవి, రవి, సూరయ్య,చంద్రమౌళి, రాద, చేరాలు ,సారయ్య, సరోజన, సురయ్య, బాబు, ప్రేమ్, సంగీత్, అఖిల్, రాజు, కొమరమ్మ, ఏకాంబరం, అజయ్, అనిల్, నరసయ్య, అశోక్, రేణుక, ఈరన్న, భాగ్యమ్మ, కృష్ణ, కుమారస్వామి, యోగి, తదితరులకి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.

## పవర్ బ్రోకర్లను పార్టీలో చేర్చుకోము

ఖానాపురం, మే 6, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గంలో పవర్ బ్రోకర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.ఈ మేరకు మండలంలోని కొత్తూరులో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 60మంది కార్యకర్తలు ఎమ్మెల్యే దొంతి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో ఉద్యోగం, ఉపాధి కరువైందని అన్నారు.ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత అందరికి ఇండ్లు ఇస్తామని తెలిపారు.నర్సంపేటలో ప్రధాన సేవకుడిగా పని చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మోహన్ లాల్, జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మండల అధ్యక్షులు హరిబాబు, సాగర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసికి ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, మే 6, ప్రభాతవార్త



మండలం లోని తిమ్మరాయుని పహాడ్ గ్రామంలో మాజీ జెడ్పిటిసి ఏటకూరి బాలజోజిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమ వారం పరామర్శించారు.ఇటీవల బాలజోజి ఆరోగ్యం బాగ లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని మాజీ జెడ్పిటిసి ఆరోగ్య విషయాలు తెలుసుకుని పరామర్శించి మనోధైరాన్ని కల్పించారు.కాంగ్రెస్ పార్టీలో చేరికలు గ్రామ పరిధిలో చంద్రుడు తండాలో మండల పార్టీ అధ్యక్షుడు చేరారు.

# ఈజీఎస్ కూలి డబ్బులు చెల్లింపులో భారీ స్కాం

-కూలీల ఫిర్యాదుతో

బయటపడ్డ వైనం

-కూలీ పని చేయని

వారికి డబ్బులు చెల్లింపు



చిట్యాల, మే 6, ప్రభాతవార్త

వేసవి కాలంలో కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారుల అలసత్వం వల్ల నీరు గారి పోతుంది. వడ్డించేవాడు మనవాడు అయితే ఏ పంక్తిలో ఉన్న పుష్కలంగా అందుతుందనే చందంగా పథకం పనులు చేయకుండా కూలీ డబ్బులను పొందుతున్న వైనం మండలంలోని నవాబుపేట గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వృద్ధులు, మహిళలు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వ్యక్తులు ఈజీఎస్ పథకంలో అధికారులు కల్పించిన పనికి వెళ్లి కూలీ డబ్బులతో పొట్ట పోసుకోవడం జరుగుతూ ఉంటుంది. ఇందుకు భిన్నంగా ఇక్కడ కూలి డబ్బులు పనిచేయని వారికి చెల్లింపులు చేశారని కూలీలు మండిపడుతున్నారు. కూలి పనులకు వెళ్లిన తమకు తక్కువ డబ్బులు చెల్లిస్తూ, పనికిరాని వారికి ఎక్కువ మొత్తంలో చెల్లింపులు చేస్తూ పథకాన్ని అభాసపాలు చేస్తున్నారని ఏకంగా ఆధారాలతో ఎంపిడివో కార్యాలయానికి చేరి ఫిర్యాదు చేయడం క్షేత్రస్థాయిలో పథకం పనితీరు ఏమాత్రం ఉందో అర్థం చేసుకోవచ్చు. వివరాల్లోకి వెళితే నవాబుపేట గ్రామంలో 2022-23 ఏడాదిలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల చేపట్టినట్లు చెప్పారు. కూలీ పనులకు వెళ్ళిన తమకు అతి తక్కువ డబ్బులు చెల్లిస్తూ, గ్రామానికి చెందిన ప్రముఖ వ్యక్తులకు, పెద్ద రైతులకు, హన్మకొండ, హైదరాబాద్ నగరాల్లో ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు సైతరం కూలి డబ్బులను వారి ఖాతాల్లో జమ చేసినట్లు కూలీలు ఇటీవల ఎంపిడివో జయశ్రీ కి ఆధారాలతో కూడిన ఫిర్యాదు చేశారు. ఆ ఏడాది చేపట్టిన పనులకు రూ. 8 లక్షల కూలీ డబ్బులను పనులకు రాని వ్యక్తులకు చెల్లింపులు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈజీఎస్ పథకంలో అధికారులు ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తు తమకు అనుకూలమైన వ్యక్తులకు డబ్బులు చెల్లించి, భారీ స్క్యాములకు పాల్పడుతూ వారి నుండి కొంత మొత్తాన్ని లాక్కుని పథకం అమలుకు తూట్లు పొడుస్తున్నారని మండిపడుతున్నారు. అయితే జిల్లా అధికారులు ఓపెన్ ఫోరం పేరుతో నామమాత్రంగా పనుల వివరాలు, చెల్లింపులు తెలుసుకొని రికార్డులను తగలబెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కంటి తుడుపు చర్యగా అక్రమాలు జరిగాయని, సంబంధిత అధికారులకు మెమొలు జారీ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. అయితే గతంలో మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన నిధులను సైతరం కాజేసిన భారీ స్క్యామ్ చరిత్ర కూడా ఇదే గ్రామంలో వెలుగు చూడడం విశేషం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా శాఖ అధికారులు స్పందించి, పనిచేయని వ్యక్తులకు చెల్లించిన కూలీ డబ్బులను రికవరీ చేయించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## సమతుల్య ఆహారంతో పిల్లల శారీరక మానసిక అభివృద్ధి

-అంగన్వాడి వార్షికోత్సవ

వేడుకలలో సిడిపిఓ రాధిక, సూపర్వైజర్ సరస్వతి

మల్హర్‌రావు, మే 6, ప్రభాతవార్త



మండలంలోని కొండంపేట అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఈసీసీఈ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సిడిపిఓ రాధిక మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల తల్లి గర్భం నుండి మొదలుకొని ఎనిమిది సంవత్సరాల వయసు వచ్చేవరకు వివిధ దశలలో మెదడు మరియు ఇతర శరీర భాగాల అభివృద్ధి చెందుతాయని, ఇట్టి అభివృద్ధికొ తోడ్పడే విధంగా అంగన్వాడి కేంద్రాలలో సమతుల్యమైన ఆహారం తో పాటుగా మానసిక ఉల్లాసం కోసం కేంద్రాలలో పిల్లల కోసం ఆటలు, పాటలు మరియు కథల ద్వారా మానసిక అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తున్నామని ఆమె వివరించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పిల్లలను తల్లిదండ్రులు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పిల్లలు చేసిన డాన్స్ ప్రోగ్రాం పలువురిని ఆకర్షించింది. కార్యక్రమంలో సూపర్వైజర్ సరస్వతి, అంగన్వాడి టీచర్ కళ్యాణి, స్థానిక ఏఎన్ఎమ్ విజయ మరియు పిల్లలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

-జెడ్పి సీఈవో విజయలక్ష్మి

చిట్యాల, మే 6, ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జెడ్పిసీఈవో విజయలక్ష్మి అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మహిళలకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించిందని చెప్పారు. మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఓటు హక్కుకు ఉంటుందని చెప్పారు. అనంతరం మహిళల చే ప్రతిజ్ఞ చేయించారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన అనంతరం తాగునీటి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. నీటి కుళాయిలను పరిశీలించి, తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమె వెంట ఎంపీడివో జయశ్రీ పంచాయితీ కార్యదర్శి రవికుమార్, సిబ్బంది ఉన్నారు.

## గెలిచినా సర్టిఫికెట్ ఇవ్వని సింగరేణి యాజమాన్యం

భూపాలపల్లి, మే06, ప్రభాతవార్త

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి ఆరు మాసాలు గడచినా ఇప్పటి వరకు యాజమాన్యం గుర్తింపు సంఘం లెటర్ ఇవ్వకపోవటం సరైందికాదని భూపాలపల్లి ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచీ సెక్రటరీ జి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జి సుధాకర్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని కోమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగినా నేటి వరకు యాజమాన్యం అధికారిక ఉత్తర్వుల కాపీని ఇవ్వలేదన్నారు. సింగరేణిలో మళ్లీ రాజకీయ జోక్యం పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు నూకల చంద్రమౌళి, తాళ్ల పోశం, సతీష్, రాము, బివిఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి కృషితో పని వేళల మార్పు

భూపాలపల్లి, మే06, ప్రభాతవార్త



ఎండ తీవ్రతను గుర్తించి ఐఎన్‌టియుసి చేసిన కృషితో పని సమయాలను సింగరేణి యాజమాన్యం మార్చిందని భూపాలపల్లి ఏరియా బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య అన్నారు. రోజు రోజుకు ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కార్మికులు విధులకు హాజరయ్యేందుకు జంకుతున్నందున పని సమయాలను మార్చాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ యాజమాన్యం దృష్టికి తీసుకుపోవటం జరిగిందని అన్నారు. దీంతో సోమవారం నుండి పని సమయాలను మార్చటం జరిగిందని వెల్లడించారు. మొదటి షిఫ్టు ఉదయం 6 నుండి మద్యాహ్నం 2 గంటల వరకు, రెండవ షిఫ్టు 4 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు, రాత్రి షిఫ్టు రాత్రి 11 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు మార్చటం జరిగిందని వివరించారు. ఇందుకు సహకరించిన జనక్‌ప్రసాద్‌కు జోగ బుచ్చయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## యువతి, యువకులు రైల్వే ఉద్యోగాలకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి

-పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

-కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్



మల్హర్‌రావు, మే 6, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 18 సంవత్సరాలు నిండి పదవ తరగతి మొదలుకొని ఆపై చదువులు చదివిన యువతి యువకులు రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్-2024 ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కాటారం డిఎస్పి కార్యాలయంలో ఆన్లైన్ ఆప్లికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 14వ తేదితో గడువు ముగుస్తుందని ఇట్టి అవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగపరుచుకోవాలని ఎస్సై నరేష్ తెలిపారు.

## క్రికెట్ ఐపిఎల్ బెట్టింగ్ ఆరుగురు బైండోవర్

టేకుమట్ల, మే 06, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి టేకుమట్ల మండలంలో వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు పై క్రికెట్ ఐపిఎల్ బెట్టింగ్ కేసులో స్థానిక తహశీల్దార్ కే విజయలక్ష్మి ముందు బైండోవర్ చేశారు. స్థానిక ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం పంగిడిపల్లి గ్రామానికి చెందిన గంధం సర్వోత్తమ్, బండారు శివ, ఆశిరెడ్డిపల్లి రమేష్, వెలిశాల గ్రామానికి చెందిన దామరవెన నారాయణరావు, వెలిశాల గ్రామానికి చెందిన చిల ఎవేరు కుమార్, పంగిడిపల్లి గ్రామానికి చెందిన గంధం సుమన్, అనే వ్యక్తుల పై క్రికెట్ ఐపీఎల్ బెట్టింగ్ కేసులో అరెస్టు చేసి స్థానిక తహశీల్దార్ కే విజయలక్ష్మి ముందు హాజరు పర్చినట్లు ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపారు.

## రాఘవరెడ్డిపేట శివాలయానికి ఇరువై వేల రూపాయల విరాళం

టేకుమట్ల, మే 06, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామ శివాలయానికి టేకుమట్ల ఆదిలక్ష్మి ఆసుపత్రి డాక్టర్ వి రవీందర్రావు ఇరువై వేల రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ అభివృద్ధి కమీటి చైర్మన్ వంగ ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వంగ ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ రాఘవరెడ్డిపేట శివాలయ అభివృద్ధి కోసం శివాలయ కమిటీకి విరాళం ఇచ్చిన ఆది లక్ష్మి ఆసుపత్రి డాక్టర్ రవీందర్రావు కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు, ఆ పరమశివుని అనుగ్రహంతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాము అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమీటి సభ్యులు, తుమ్మేటి సురేందర్‌రెడ్డి, లక్ష్మిణ్, సోమ రమేష్, కొండ్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం

**-మరిపెడ సిఐ హతిరాం**

మరిపెడ,మే6,ప్రభాతవార్త



ఆర్యవైశ్యులు పేద ప్రజల కొరకు చేస్తున్న సేవలు అభినందనీయమని మరిపెడ సిఐ హతిరాం అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని మాకుల వెంకటేశ్వరస్వామి ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐ మాట్లాడుతూ వేసవి కాలంలో దేవాలయాలకు వచ్చే భక్తుల కొరకు మజ్జిగ పాకెట్‌లు ఉచితంగా పంపిణీ చేయడం సంతోషకరం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యర్కమంలో ఎస్సైలు తహెర్‌బాబా, గంద్ర సంతోష్, ఆర్యవైశ్యులు భరత్, శ్రీనివాస్, మురళి, వెంకన్న, నాగేశ్వర్‌రావు, మధు, రాజు, గణేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పారువేట ఉత్సవం

మరిపెడ,మే6,ప్రభాతవార్త



ప్రసిద్దిగాంచిన శ్రీమాకుల వెంకటేశ్వరస్వామి పారువేట(బళ్లు తిరుగుట) ఉత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, త్రాగునీరు, చల్లని పందిళ్లు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగాణం భక్తులతో కిటకిటలాడింది. మరిపెడ మున్సిపాలిటి పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పేరుప్రఖ్యాతలు గాంచిన మాకుల వెంకటేశ్వరస్వామి దర్శనంతో తమ కష్టాలు తొలిగిపోయి పాడిపంటలు సంవృద్ధిగా పండి సుఖసంతోషాలతో తులతూగుతామని భక్తుల ప్రగాఢ విశ్వాసం

# పిడుగుపాటు బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

మరిపెడ,మే6,ప్రభాతవార్త

మండలంలో ఆదివారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో కూడిన వర్షంతో గ్రామంలోని షేక్ ఉస్మాన్ ఇంటిపై పిడుగు పడింది. ఈ ప్రమాధంలో ఇంట్లోని గృహోపకరణాలు కాలిపోగా ఉస్మాన్ బార్య, పిల్లలకు స్వల్ప గాయాలైయ్యాయి. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సోమవారం బాధితుని ఇంటికి చేరుకొని పరామర్శించారు. ఇంటిని పరిశీలించి వస్తు నష్టం జరుగడంతో బాధితులను ఆదుకోవాలని స్థానిక తహాశీల్దారుకు రిఫర్ చేశారు. తక్షణ సాయంగా బాధిత కుటుంబానికి రూ.25000 అందించారు. ఎమ్మెల్యే వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ తాజోద్దిన్, రవికాంత్, షేక్ అప్జల్, అజీజ్, అప్సర్, సత్తార్, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, కుడితి వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సంతోష్, లక్ష్మినారాయణ, ఉపేందర్, రామస్వామి, పరుశురాములు, వెంకన్న, సైదులు, వికాస్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# కంఠమేశ్వరుని ఉత్సవాలకు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్

నర్సంపేట,మే 6, ప్రభాతవార్త



నర్సంపేట మండలంలోని దాసరిపల్లి గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ కంఠమేశ్వరుని పండుగ ఉత్సవాలకు గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సావాలలో భాగంగా ఈ నెల 4న ఆలయంలో దోర్నపాక అలంకరణ జరిగింది.ఆదివారం రోజు గ్రామంలోని గౌడ కులానికి చెందిన పురుషులు నూతన తెల్లని వస్త్రాలు ధరించి కొత్త బిందెలో పరిశుభ్రమైన నీరు పోసి బిందెకు పూలమాల వేసి,మూడు అడ్డ నామాలతో అలంకరణ చేసి తలపై ఎత్తు కొని గౌడ పూజారులు సమ్మయ్య,లక్ష్మన్‌ల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా ఆలయానికి వచ్చి విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు.ఈ ఊరేగింపులో హారతి పళ్లెంలతో మహిళలు,బంధువులు పెద్ద ఎత్తున తరలిరావడం జరిగింది.సోమవారం రోజు కంఠమేశ్వరుని బోనాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు వళ్ళాల శేఖర్ గౌడ్, సారకోలా పెద్ద మనిషి వళ్లాల నరేష్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల అనిల్ గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్రనాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటలను పరిశీలించిన జిల్లా అధికారులు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశాల మేరకు జిల్లాకేంద్రంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, లింగాలఘణపురం మండలంలాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి వడగండ్ల వర్షానికి నష్టపోయిన మామిడితోటలు, వరి, మొక్కజొన్న పంటలను జిల్లా వ్యవసాయ, ఉద్యాన వనశాఖ అధికారులు వినోద్‌కుమార్, కేఆర్ లత పరిశీలించారు. ఈసందర్భంగా పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామంలో పంట నష్టపోయిన రైతులతో సమావేశమై పంటనష్టం వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియచేశారు. దాదాపు 619ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లుగా ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. అదేవిధంగా రైతుల వారీగా పూర్తి సమగ్ర నివేదికను తయారుచేసి సమర్పించాల్సిందిగా వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటేశ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కత్తుల లక్ష్మీ

రఘునాథపల్లి, మే 6 ప్రభాతవార్త :



మండల ంలోని కోడూరు గ్రామంలో పిడుగుపడి మరణించిన దాసరి అజయ్ కుటుంబాన్ని వర్దన్ స్వచ్చంద సేవాసంస్థ నిర్వాహకురాలు కత్తుల లక్ష్మీ రవీందర్ సోమవారం సందర్శించి పరామర్శి ంచారు. ఈసందర్భంగా కుటుంబానికి ఆసరాగా ఉంటామని రూ.5వేలు ఆర్థికంగా సాయం అందించారు. వారివెంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

# టాస్ పరీక్షా క్షేంద్రాలను సందర్శించిన డిఈవో

మహబూబాబాద్,మే6,ప్రభాతవార్త



జిల్లాలో జరుగుతున్న ఓపెన్ ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్స్ పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో ఉన్న వసతులను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రాక్టికల్స్‌కు 34మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాగా 29మంది హాజరవడం జరిగిందని నలుగురు గౌర్హాజరైనట్లు తెలిపారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు

**-100లీటర్ల బెల్లంపానకం, 20లీటర్ల గుడుంబా ధ్వంసం**

**-రూరల్ ఎస్సై దీపిక**

మహబూబాబాద్,మే6,ప్రభాతవార్త



మహబూబాబాద్ మండలంలోని బుడగుట్ట తండాలో సోమవారం గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు రూరల్ ఎస్సై దీపిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆధేశాల మేరకు గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 100లీటర్ల బెల్లంపానకం, 20లీటర్ల గుడుంబాను ధ్వంసం చేశామన్నారు. బాధ్యులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆమె వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

మరిపెడ,మే6,ప్రభాతవార్త

పిడుగుపాటుకు గురై నష్టపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ జిల్లా గ్రంథాలయశాఖ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు కోరారు. ఆదివారం మున్సిపాలిటికి చెందిన షేక్ ఉస్మాన్ ఇంటిపై పిడుగు పడి తీవ్ర గాయాలపాలు కాగా సోమవారం నవీన్‌రావు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడుగుపాటుకు ఇంట్లో సమాన్లు ఫ్రిడ్జ్, టీవీ, ఫ్యాన్, ఖరీదైన ఫోన్‌లు కాలిపోవడం చాలా బాధకరం అన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా సుమారు 3లక్షల ఆస్తినష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట రామడుగు అచ్యుతరావు, వెంకన్న, మహేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు పరుశురాములు, బిక్షం, నాయకులు నాగమణి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న తదితరులు ఉన్నారు.



# హోం ఓటింగ్‌లో 70ఓట్లు పోలింగ్ : తహశీల్దార్



నెల్లికుదురు, మే 6, ప్రభాతవార్త

మండలంలోని వివిద గ్రామాల్లో ఉన్న వృద్దులకు మండల వ్యాప్తంగా సోమవారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు హోం ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని వ్యాప్తంగా ఉన్న పోలింగ్ స్టేషన్‌లకు సంబందించిన 74ఓటర్లకు గాను 70మంది వృద్దులు ఓటును వినియోగించుకోగా, 01 చనిపోగా, 03 గైరాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

**చిన్నగూడురు :** మండలంలో సోమవారం హోమ్ ఓటింగ్ నిర్వహించినట్లు తహశీల్దారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం తీసుకొచ్చిన హోమ్ ఓటింగ్ విధానం పోలింగ్ కేంద్రానికి వెళ్లలేని వృద్దులు, దివ్యాంగుల కోరకు తీసుకొచ్చిందన్నారు. మండలంలోని హోమ్ ఓటింగ్‌కు 47మంది ధరఖాస్తు చేసుకోగా 44మంది ఓటును వినియోగించుకున్నారని మిగిలిన ముగ్గురు వినియోగించుకోలేదని తెలిపారు.

## ఏటిఎం మూసివేతతో వినియోగదారుల ఇబ్బందులు

నెల్లికుదురు, మే 6, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఆర్థిక లావాదేవిల నిమిత్తం ఉన్న ఒకే ఒక్క బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ), కానీ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ఏటిఎం మూసి ఉండటంతో డబ్బులు తీసుకోవడానికి వినియో గదారులకు ఇబ్బందులు కలుగుతుందని, ఎటిఎంను తెరిచి ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...బ్యాంక్‌లో నగదు తీసుకోవాలంటే కొద్ది మొత్తం రూ. 20వేలు అపైన అయితే బ్యాంక్‌కు రావాలని, రూ. 20 వేల లోపు చిన్న మొత్తాలను ఏటిఎంలో కానీ, మిని బ్యాంక్‌ల్లో కానీ డ్రా చేసుకొండని బ్యాంక్ వారు చెప్తుతుంటారని, కానీ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ఏటిఎం ఎప్పుడు మూసి ఉంటుందని, ఎప్పుడు పనిచేస్తుందో వినియోగదారులకు తెలియకుండా పోతుందన్నారు. ఈ క్రమంలో మీని బ్యాంక్‌లో కొద్దిపాటి మొత్తాన్ని డ్రా చేసుకుందామని పోతే గత రెండు నెలలుగా అక్కడ డ్రా కావడం లేదని మిని బ్యాంక్ నిర్వాహాకులు చెప్తున్నారని పలువురు బ్యాంక్ వినియోగదారులు వాపోతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకుగాను ఏటిఎంలను తెరిచి డబ్బులు డ్రా చేసుకునే సౌకర్యం కల్పించాలని కోరారు.

## ఓటు హాక్కును సద్వినియోగం చేసుకోవాలి

ఇనుగుర్తి, మే 6, ప్రభాతవార్త



రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు, ప్రశాంతంగా పోలింగ్ నిర్వాహాణకు సహకరించాలని మహాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సై వంశీధర్ ప్రజలకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల సెంటర్లో వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో ఓటును వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరు సంయమనం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిద పార్టీల నాయకులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మైక్‌సెట్ అందచేత

పెద్దవంగర, మే6, ప్రభాతవార్త



మండలంలోని గంట్లకుంట గ్రామంలోని హనుమాన్ భక్తులకు సోమవారం రావుల కర్ణాకర్ రూ. 30వేలు విలువ చేసే మైక్‌సెట్‌ను గురుస్వామి జిలుకర అశోక్‌కు విరాలంగా అందజేసి భక్తిని చాటుకున్నారు. కర్ణాకర్ ప్రతి యెడాది భక్తులకు ఎది రకంగా సహాయం చేస్తున్నారని వారి కుటుంబాన్ని చల్లగా చూడాలని భగవంతున్ని కోరుకున్నట్లు భక్తులు తెలిపారు.

## పార్టీకోసం అంకిత భావంతో పనిచేస్తా

ఇనుగుర్తి, మే 6, ప్రభాతవార్త



పార్టీకోసం అంకిత భావంతో పనిచేస్తామని ఇటీవల ఎలక్షన్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్‌గా నియామకమైన మండల కేంద్రానికి చెందిన తమ్మడపల్లి కుమార్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ....తాను మొదటి నుండి కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి సామాన్య కార్యకర్తగా కృషిచేశామని, తమను గుర్తించి ఈ అవకాశం ఇవ్వడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తు, మున్ముందు పార్టీకోసం నిబద్దతతో ఆహార్నిషలు పనిచేయనున్నట్లు తెలిపారు. తనకు అవకాశం రావడాన్ని పురష్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్, పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి, కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నాల కట్టయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్‌రెడ్డి, శెట్టిబోయిన యాకయ్య, కొలిపాక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో పాడిగేదెలు మృతి

ఇనుగుర్తి, మే 6, ప్రభాతవార్త



మండలంలోని చిన్న ముప్పా రంలో విద్యుత్‌షాక్‌తో రెండు పాడిగేదెలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..గ్రామం పక్కనే ఉన్న వ్యవసాయబావి వద్దకు మేతకు వెళ్ళిన గ్రామానికి చెందిన నర్ర పద్మవెంకన్న, పెద్దతండాకు చెందిన బానోతు బీకు చెందిన పాడి గేదెలు రెండు మృతి చెందాయని, వీటి విలువ సుమారు రూ. 1లక్ష 50వేలు ఉంటుందని పాడితోనే జీవనం కొనసాగించే మా కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని భోరున విలపిస్తూ వేడుకుంటున్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, మే 6, ప్రభాతవార్త



ఎన్నికల నేపద్యంలో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం టిఆర్ఎస్ నాయకులు ఇట్టి వీరారెడ్డి కుమారుడు గుండెకు సంబందించిన అపరేషన్ చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి యోగక్షేమాలపై కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రేస్ ప్రభుత్వం అంతులేని హామీలను ఇచ్చిందని, గెలిచి మూడు నెలలైనా హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, నాయకులు రవీందర్‌రెడ్డి, వంశీ, గోపా, మిర్యాల వెంకన్న, లింగన్న, సీతారాం, వీరస్వామి, విక్రమ్, జయపాల్‌రెడ్డి, మహేష్, లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రాజ్యాంగాన్ని రక్షించడమే దళితుల ఏజెండా

తొర్రూరు, మే 06, ప్రభాతవార్త



రిజర్వేషన్లు, రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగా ప్రకటిస్తున్న బిజెపీ పార్టీ నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించడమే దళితుల ఏజెండాగా పనిచేయాలని మాలమహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలో అధ్యక్షుడు గార అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మహేష్ మాట్లాడుతూ అహంకారంతో బిజెపి పార్టీ 400 సీట్లు ఇసే రాజ్యాంగాన్ని రిజర్వేషన్లు మారుస్తామని ప్రకటించడం సిగ్గు చేటు అని అన్నారు. అటువంటి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అబేంద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అబేంద్కరిజాన్ని కాపాడుకోవడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరు ఖండించి ఓటు ఆయుధంతో బుద్ధి చెప్పాలని అన్నారు. గతంలో జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగా రక్షణ యాత్ర నిర్వహించి బిజేపీ కుట్రలను ఎండగట్టడం జరిగిందని భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు ఏ రాజకీయ పార్టీలు తీసుకున్న మాలమహానాడు ఏ పోరాటానికైన సిద్ధమని దానికి దళితులంత ఐక్యంగా కదిలి రావలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, నగేష్ ,రాకేష్, రవి, అంజయ్య, శ్రీనివాస్, ధర్మయ్య, పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 1నుంచి 31వ తేదీ వరకు 14సంత్సరాల లోపు వయసు కలిగిన బాలబాలికలకు జనగామ జిల్లాలో వివిధ ప్రదేవాలలో కబడ్డీ, అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, మార్షల్ ఆర్ట్స్, బాక్సింగ్, సాఫ్ట్‌బాల్ క్రీడలలో పది వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహింబడుతున్నాయని జిల్లా యువజన క్రీడల అధికారి బి.వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను బాలబాలికలు సద్వినియోగం చేసుకొని వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాల్సిందిగా తెలియచేస్తూ పది వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు అవసరమైన క్రీడా సామాగ్రిని సంబంధిత కోచ్‌లకు అందచేస్తూ శిక్షణ శిబిరాలకు హాజరైన బాలబాలికలకు వారిలో ఉన్న క్రీడానైపుణ్యాలను మెరుగుపర్చుకునే విధంగా శిక్షణ అందించాలని కోచ్‌లను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. జిల్లాలోని వేసవి క్రీడా శిక్షణ శిబిరాల వివరాలు ఈవిధంగా ఉన్నాయి... జనగామ మినీస్టేడియంలో అథ్లెటిక్స్‌కు కోచ్ టి.రంజిత్‌కుమార్, జనగామ జడ్పీహైస్కూల్ ధర్మకంచలో కబడ్డీ కోచ్ ఎన్.సురేందర్, స్టేషన్‌ఘన్‌పూర్‌లోని విద్యాజ్యోతి డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో ఫుట్‌బాల్ కోచ్ ఎస్.మహేష్, అదేవిధంగా జడ్పీహైస్కూల్ స్టేషన్‌ఘన్‌పూర్‌లో బాక్సింగ్ కోచ్ ఇ.రాజు, పాలకుర్తి జడ్పీహైస్కూల్ చెన్నూరులో సాఫ్ట్‌బాల్ కోచ్ బి.సందీప్, చెన్నూరు మహర్షి స్కూల్‌లో వాలీబాల్ కోచ్ ఆర్.కుమారస్వామి, దేవరుప్పుల మండలం కడవెండి సెయింట్ జోదిబ్రిట్టోహైస్కూల్‌లో కబడ్డీ కోచ్ పి.అంజనేయులు, జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి జి జడ్పీహైస్కూల్‌లో మార్షల్ ఆర్ట్స్ కోచ్ ఎ.రాజేంద్రం, నర్మెట జడ్పీహైస్కూల్‌లో మార్షల్ ఆర్ట్స్ కోచ్ వై.బాబు, చిల్పూర్ జడ్పీహైస్కూల్‌లో కబడ్డీ కోచ్ బి.నాగరాజు వ్యవహరిస్తారని తెలిపారు. మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్‌ను కలిసిన కోచ్‌లను బాలబాలికలకు వారిలో ఉన్న క్రీడానైపుణ్యాలను మెరుగుపర్చుకునే విధంగా శిక్షణ అందించాలని కోచ్‌లను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు.



# యాచకునికి హనుమాన్ భక్తుల సపర్యలు

**కేసముద్రం, మే 6, ప్రభాతవార్త**

కేసముద్రం రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఉండే ఓ యాచకునికి స్థానిక హనుమాన్ భక్తులు సపర్యలు చేసారు. మానవసేవే మాధవ సేవ నినాదంతో స్టేషన్ ప్రాంతంలో ఎవరు దిక్కులేని స్థితిలో ఉన్న యాచకుడిని హనుమాన్ భక్తులు చేరదీసారు. మాసిన గడ్డం, చింపిరి జుట్టుతో ఉన్న యాచకుడికి క్షురకుడి సాయంతో వెంట్రుకలు శుభ్రం చేయించి కొత్త బట్టలు వేయించారు. యాచకుడికి సేవ చేసేందుకు ఆంజనేయస్వామి తమకు అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారులు దారావత్ భీమానాయక్, సుధాకర్, లాల్‌సింగ్, సంజీవ, శ్రీహర్ష, గణేష్, సంజయ్, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**గూడూరు, మే 6, ప్రభాతవార్త**



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జున్నూరు కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు ఆర్థికసాయమందించారు. ఈ ఆర్థికసాయం మొత్తాన్ని ఆ పార్టీ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ కుమారస్వామి ఆకస్మిక మృతి దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. గ్రామ పార్టీ పక్షాన తనవంతుతో పాటు మొత్తం రూ.13 వేలు కుమారస్వామి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, సమ్మెట శ్రీను, బత్తుల రామన్న, భూపతి శ్రీను, వెంకన్న, కుమారస్వామి, సారయ్య, రాంచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# టిఎంహెచ్‌పిఎస్ యూత్ అధ్యక్షుడిగా మదార్‌పాషా



**కేసముద్రం, మే 6, ప్రభాతవార్త**

తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి మండల యూత్ అధ్యక్షుడిగా కేసముద్రం స్టేషన్‌కు చెందిన ఎండి మదార్‌పాషాను నియమించారు. ఈమేరకు టిఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ అజీం సోమవారం కేసముద్రంలో సదరు నియామక ఉత్తర్వులు మదార్‌పాషాకు అందజేసారు. తన నియామకానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్‌మీడియా చైర్మన్ షేక్ షాహిద్, ఎండి సాజిద్ పాల్గొన్నారు.

# శోభాయమానంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**





భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## కులధృవీకరణ, పోడుపట్టాలు మంజూరు చేయండి

**-మంత్రికు వినతిపత్రం సమర్పించిన చర్ల వాసులు**

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలో గత 50 సంవత్సరాలుగా నివసిస్తున్న గిరిజన వలస ఆదివాసీలకు కులధృవీకరణ పత్రాలు 2018వ సంవత్సరం నుంచి నిలుపుదల చేయడం జరిగిందని, అట్టి కులధృవీకరణ పత్రాలు మరలా వలస గిరిజన, ఆదివాసీలకు మంజూరు చేయాలని, పోడు భూముల పట్టాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చర్ల మండల వాసులు, కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్, చర్ల పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, జడ్పీటీసీ ఇర్ప శాంత, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, దేవభక్తుని రామకృష్ణ, ఎస్‌సీసెల్ నాయకులు తోటమళ్ళ వరప్రసాదులు పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలి

**ఖమ్మం, మే 6, ప్రభాతవార్త:**

జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికా రులతో ధాన్య కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్య కొనుగోలుకు 236 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. 78 కేంద్రాల్లో కొనుగోళ్ల జరిపినట్లు, ఇప్పటికి 11317.720 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన అన్నారు. ఎక్కడ ఏ కేంద్రంలోనూ ధాన్యం నిల్వ ఉండకూడదని, ఎప్పటికప్పుడు రవాణా చేయాలని ఆయన అన్నారు. ఆకాల వర్షాల పట్ల అన్ని జాగ్రత్తలు చేపట్టాల న్నారు. ధాన్యం ఎక్కువగా వచ్చే కేంద్రాలకు ఎక్కువ లారీలు పంపాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎంత ధాన్యం ఉన్నది, కేంద్ర పరిధిలోని గ్రామాల్లో ఎంత మేర ధాన్యం ఉన్నది నివేదిక సమర్పించాలన్నారు.1840 ట్యాబ్ నమో దులు చేసినట్లు తెలిపారు. పెండింగ్ ట్యాబ్ నమో దులు వెంటనే పూర్తి చేయాలన్నారు. రైస్ మిల్లుల తనిఖీ లు చేపట్టి, సిఎంఆర్ ఎంత, ఇతరాలు ఎంతమేర ఉన్నవి చూడాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, ధాన్య కొనుగోళ్లను పరిశీలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ దశలోనూ ఆలస్యం చేయకూడదని కొన్న ధాన్యాన్ని నమోదులు పూర్తి చేసి, వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆయన తెలిపారు. ఓపిఎంఎస్ నమోదులు పూర్తి చేసి, రైతులకు ధాన్యం డబ్బులు అంద ేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. గత సంవత్స రంలో ఇదే సమయంలో ఎంత మేర సేకరించింది ఇప్పుడు ఎంత సేకరించింది పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవా లని ఆయన తెలిపారు. సమీక్షలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికా రిణి విజయనిర్మల, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా పౌరస రఫ రాల అధికారి చందన్‌కుమార్, జిల్లా పౌర సరఫ రాల మేనే జర్ శ్రీలత, జిల్లా రవాణా అధికారిణి ఆఫ్రీన్, జిల్లా ఉద్యా నవన అధికారి వెంకట రమణ, జిల్లా మార్కె టింగ్ అధికా రి ఎంఏ అలీమ్, అదనపు డిఆర్డీవో శిరీష పాల్గొన్నారు.

# మణుగూరులో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 6 :**

ఈ నెల 13న జరగనున్న లోకసభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మణు గూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు లు పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిం చారు. మణుగూరు పట్టణంలోని సురక్షా బస్టాండ్ నుండి పూలమార్కెట్ మీదుగా సినీమా హాల్ సెంటర్ వరకు అక్కడి నుండి అంబేద్కర్ సెంటర్, టెలిఫోన్ ఎక్చ్సేంజ్ వరకు ప్రధానరహదారిపై ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం మణుగూరు డిఎస్పీ వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ లోకసభ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ నేతలు, ప్రజలు పోలీసులకు సహకరిం చాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల కమీషనింగ్ నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో చట్టపరంగా చర్యలు తప్పవని హె చ్చరిం చారు. ప్రజ లు ఎలాంటి ప్ర లోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు విని యోగించ ుకోవాలని



ఇందుకు పోలీసుల సహకారం ఎల్లవేళలా భరోసా కల్పించేందుకే కవాతు నిర్వహించనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ సతీష్ కుమార్, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, ఏడూళ్ళ బయ్యారం సీఐ కరుణాకర్, ఎస్సైలు సురేష్, కుమార్, తిరుపతి, రాజేష్, వెంకటప్పయ్య, రాజేందర్, టీఎస్ ఎస్పీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**ఈవిఎం కమిషమింగ్ ప్రక్రియను పరిశీలించిన వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్**

**-బ్యాలెట్ యూనిట్లలో అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనిపించేల ఏర్పాటు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

బ్యాలెట్ యూనిట్లలో ఓటర్లకు గుర్తులు స్పష్టంగా కనిపించేలా పకడ్బందీగా అమరుస్తున్నట్లు వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ తెలిపారు. సోమవారం సింగరేణి మినీ ఫంక్షన్ హాల్లో కొనసాగుతున్న ఈవిఎమ్, వివి ప్యాట్ ల కమిషనింగ్ రెండో రోజు కమిషనింగ్ ప్రక్రియను, జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బాలేట్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో 317 పోలింగ్ కేంద్రాలున్నాయని అన్నారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గంలో 42 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నందున మూడు బాలేట్ యూనిట్లు వినియోగించాయాల్సి ఉన్నట్లు తెలిపారు. మొత్తం ఈ ఎన్నికల ప్రక్రియకు 1236 బాలెట్ యూనిట్లు, 412 కంట్రోల్ యూనిట్లు, 412 వివి ప్యాట్ లు కమిషనింగ్ ప్రక్రియ పగడ్బందిగా చేపట్టినట్లు తెలిపారు. కమిషనింగ్ ప్రక్రియలో ఏ చిన్న పొరపాటు జరుగకుండా తగు జాగ్రత్తలు చేపట్టామని, కమిషనింగ్ ప్రక్రియకు 30 సెక్టార్లుగా విభజించి టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి 10 టేబుల్స్ పరిశీలనకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. వివి ప్యాట్లను, కంట్రోల్ యూనిట్లను పోలింగ్ కేంద్రాల వారిగా నంబర్లను వేసి భద్రపరుస్తున్నట్లు తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కమిషనింగ్ కేంద్రంలో అత్యవసర చికిత్స కేంద్రం, చల్లదనం కొరకు కూలర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రతిష్టాత్మకంగా ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ జరుగుతున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి



భూపాలపల్లిలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో హెల్ప్ లైన్ ఏర్పాటు ద్వారా ఓటరు పరిశీలన చేస్నున్నారని, తదుపరి పోలింగ్ కేంద్రం వారిగా ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ 8వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం ఉందని తెలిపారు. 7,8 తేదిలు అనగా రెండు రోజులు మాత్రమే సమయం ఉన్నందున పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగానికి సమయం ఉందని అన్నారు. నిర్ణీత పోలింగ్ సమయం ముగిసే సమయానికి ఓటర్లుకు చివరి నుండి ముందుకు క్రమసంఖ్య వారిగా స్లిప్పులు జారీ చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని పర్యవేక్షణకు డిపిఓ నారాయణరావును నోడల్ అధికారిగా నియమించామన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో ఓటరు ధృవీకరణ చేయాల్సి ఉన్నందున గెజిటెడ్ అధికారులను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు, ఆర్డిఓ, సహాయ రిటర్నింగ్ అధికారి మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చుల వివరాలు అందజేయాలి

**- అభ్యర్థుల ఎన్నికల వ్యయాల తనఖి**

**- ఈ నెల 10వ తేదీన మూడవ దఫా పరిశీలనకు పోటీచేసే అభ్యర్థులు ఖర్చుల రిజిస్టర్ల హాజరు కావాలి**

**- 42 మంది అభ్యర్థులకు గాను 38 మంది మాత్రమే ఖర్చుల వివరాలు అందించిన అభ్యర్థులు**

**- కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ.దిలిబస్, ధీరజ్ సింగా**

*వరంగల్ కలెక్టరేట్, మే 6, ప్రభాతవార్త:*

త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోటీలో పోటీ చేస్తున్న





అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా అందజేయాలని కేంద్ర ఎన్నికల పరిశీలకులు, ఏ. దిలిబన్, ధీరజ్ సింగాలు అన్నారు. ఎన్నికల వ్యవయ పరిశీలనలో భాగంగా రెండవ విడతలో సోమవారం వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో అభ్యర్థులు ఇప్పటి వరకు నిర్వహించిన వ్యయ సంబంధిత రిజిస్టర్‌లను ఎక్స్ పెండేచర్ అబ్జార్వర్లు తనఖి చేశారు. ఎన్నికల



బరిలో ఉన్న 42 మంది అభ్యర్థులలో 38 మంది వారు నిర్వహిస్తున్న ఎన్నికల ఖర్చుల సంబంధిత రిజిస్టర్‌లను సమర్పించగా తనఖీ చేయడం జరిగిందని, ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 77 ప్రకారం అభ్యర్థులు విధిగా హాజరై ఎన్నికల ఖర్చులు పరిశీలించుకోవాలని, హాజరు కానీ 10 మంది అభ్యర్థులకు నోటీసులు అందజేయడం జర్గుతుదని తెలపారు. ఈ నెల 10వ తేదీన మూడవ దఫా పరిశీలనకు పోటీలోనున్న అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల రిజిస్టర్లతో తప్పకుండా హాజరు కావాలని, లేనిచో ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 10ఏ క్రింద అభ్యర్థులు మూడు సంవత్సరాల పాటు ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటించడం జరుగుతుందని ఎన్నికల వ్యయ పరిశీలకులు తెలిపారు. ఎన్నికల ప్రచారం దృష్ట్యా అభ్యర్థులే కాకుండా వారి సంబంధిత ఏజెంట్లు కూడా ఇట్టి వ్యయ సంబంధిత రిజిస్టర్లను పరిశీలనకు అందజేయవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారి రామిరెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి, 7 అసంబ్లీ సెగ్మెంట్లలోని సహాయ వ్యయ అధికారులు, పోటీ చేసే అభ్యర్థులు, వారి ప్రతినిధులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకున్న సిబ్బంది

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవరగ పరిధిలో విధులు నిర్వహించు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించడం జరిగిందని, జిల్లాలో మొత్తం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించడం జరిగిందని, జిల్లాలో మొత్తం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 2245 జారీ చేయగా రెండో రోజున 511 మంది (22.76) సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. రెండు రోజుల్లో మొత్తం 934 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు అయ్యాయని (41.6) శాతం ఓట్లు నమోదైనట్లు ఆయన తెలిపారు. ఈ నెల 8వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగానికి అవకాశం ఉందని ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగానికి సమయం ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే 85 సంవత్సరాలు పైబడిన వయోవృదులు 54, దివ్యాంగులు 24 మొత్తం 78 మంది హోం ఓటింగ్ దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 76 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని మిగిలిన ఇద్దరిలో ఒకరు మరణించగా మరొకరు ఓటు హక్కు వినియోగించు కోలేదని ఆయ స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఇంకా రెండు రోజులు మాత్రమే సమయం ఉన్నందున రేపటి నుండి అధికసంఖ్యలో ఓటర్లు వచ్చే అవకాశం ఉందని, తగు జాగ్రత్తలు పాటిస్తూ అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.



# బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



వివిధ సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పి ప్రజల నుండి 12 ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకుని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులతో స్నేహ పూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు పోలీసు స్టేషన్లో మౌళిక వస తులు కల్పించాలన్నారు.

# రోడ్డు రవాణ సంస్థ కార్మికులు ఆరోగ్యం శ్రద్ధ చూపాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే6,ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ యందు పనిచేస్తున్న కార్మికులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని ఆయుశ్మాన్ ఆరోగ్య మందిర్ బెస్తబజార్ వైద్యురాలు డాక్టర్ రమ్యలత సూచించారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి కళావతిబాయి ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన గ్రాండ్ హెల్త్ చాలెంజ్ 2.0లో భాగంగా సంస్థలో పనిచేస్తున్నటువంటి అన్నిశాఖల కార్మికులందరికి వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు, సూచనలు, అధనపు పరీక్షల కోసం ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ కార్మికులందరు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్, ఆరోగ్య విస్తరణ అధికారి వోబిలిశెట్టి రామకృష్ణ, సిస్టర్ అరుణ, ఆర్టీసీ హెల్త్ వాలంటరీస్ బి.కృష్ణంరాజు, నిర్మల, ఆశ వర్కర్ పద్మ, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యతనివ్వాలి

**డిఎంహెచ్ఓ కళావతిభాయి**

*గూడూరు, మే 6, ప్రభాతవార్త*



ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా వైద్యాధి కారులు, సిబ్బంది తగు చర్యలు తీసు కోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతిభాయి ఆదేశించారు. మండలం లోని తీగలవేణి పిహెచ్‌సిని సోమవారం డిఎంహెచ్ఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బందితో సమావేశం నిర్వహించి అన్ని జాతీయ ఆరోగ్య కార్య క్రమాలు అమలు తీరుపై సమీక్షించారు. సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులను పరిశీ లించారు. ప్రతిరోజు సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో ఉంటూ ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు తగిన వైద్యసహాయం, సలహాలు అందించాలని సూచి ంచారు. వేసవి కాలంలో సంభవించే వ్యాధులకు సంబంధించిన మందులు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. డిఎంహెచ్ఓ వెంట డిపిహెచ్ఎన్ కావేటి మంగమ్మ, వైద్యాధికారులు రాంబాబు, కిరణ్‌కుమార్ ఉన్నారు.

**కేసముద్రంలో...**

కేసముద్రం పిహెచ్‌సిని కూడా డిఎంహెచ్ఓ కళావతిభాయి సోమవారం సంద ర్శించారు. ఆసుపత్రి రికార్డులు, రిపోర్టులను తనిఖీ చేసారు. సిబ్బందితో సమావేశమై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.